RNI Regd. No. TELTEL/2023/86207

# గరుడ వార్త

తెలుగు దినపత్రిక

www.garudavarthanews.com
www.garudavarthanews.in

మేడ్చల్ మల్కాజ్గిరి | సంపుటి : 2 సంచిక : 106 | శనివారం, మే 25, 2024 | పేజీలు : 4

## తిరుమల దర్శనానికి రెండు రోజులు బ్రేక్

తిరుపతి: తిరుమలకు వేసవి రద్దీ పెరుగడంతో దర్శనానికి రెండు రోజలు దర్శనం పడుతోంది. ముఖ్యంగా శుక్ర, శని, ఆది వారాలలో సర్వ దర్శనానికి 30 నుంచి 41 గంటలు పడుతున్నట్లు తెలుస్తోంది. రద్దీ దృష్ట్యా టిటిడి కీలక నిర్ణయం తీసుకుంది. శుక్ర, శని, ఆది వారాలలో బ్రేక్ దర్శనాలు రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు టిటిడి ఓ ప్రకటన కూడా విడుదల చేసింది. బ్రేక్ దర్శనాలు, సిఫార్సు లేఖలు అనుమతించబోమని తెలిపింది.

# 'టిమ్స్' నిర్మాణాలపై రాజకీయాలా..?

## మంత్రి కోమటిరెడ్డిపై హరీశ్‌రావు ఫైర్



హైదరాబాద్ : బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన టిమ్స్ ఆస్పత్రుల నిర్మాణాలపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి విషం చిమ్మడం బాధాకరం అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. జనాభా అవసరాలకు అనుగుణంగా, అత్యాధునిక, నాణ్యమైన వైద్యాన్ని పేద ప్రజలకు అందించేందుకు కేసీఆర్ ఆలోచనతో హైదరాబాద్ నలువైపులా టిమ్స్ ఆసుపత్రులు ఏర్పాటు చేయాలని నాటి ప్రభుత్వం నిర్ణయించింది. ఆ దిశగా వేగంగా అడుగులు వేసిందని హరీశ్‌రావు గుర్తు చేశారు. కానీ 5 నెలలుగా ఆ నిర్మాణాలను, పనుల పర్యవేక్షణను గాలికి వదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం, లేని పోని ఆరోపణలు చేస్తున్నది. ఆస్పత్రులు త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలనే ఆలోచన పక్కనపెట్టి రాజకీయాలు చేస్తున్నది. టిమ్స్ ఆసుపత్రుల పట్ల కనీస అవగాహన కూడా లేకుండా ఆర్ అండ్ బీ శాఖ మంత్రి మాట్లాడటం దురదృష్టకరమన్నారు. టిమ్స్ ఎల్బీనగర్ ఆస్పత్రి నిర్మాణం జి౦14 అంతస్తులు మాత్రమే అయితే 27 అంతస్తులు అని మాట్లాడడం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అవగాహన రాహిత్యానికి నిదర్శనం అని హరీశ్‌రావు విమర్శించారు. ఎక్కువ అంతస్తులు ఉంటే పేషెంట్లు ఇబ్బంది పడతారని మొసలి కన్నీరు కార్చుతున్న మంత్రికి, ఏప్రిల్ 5, 2022న జైపూర్‌లో నాటి రాజస్థాన్ కాంగ్రెస్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ నిర్మిస్తున్న 24 అంతస్తుల ఆస్పత్రి ఎందుకు కనిపించడం లేదు.? ఇండియా కూటమిలో భాగస్వామిగా ఉన్న సీఎం అరవింద్ కేజ్రీవాల్ ఢిల్లీలో నిర్మిస్తున్న 22 అంతస్తుల ఆసుపత్రి ఎందుకు కనిపించడం లేదు.? నిజంగా పేద ప్రజలకు మంచి చేయాలనే ఆలోచన ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉంటే, త్వరితగతిన టిమ్స్ ఆసుపత్రి నిర్మాణాలను పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలి. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా వైద్య సదుపాయాలు పెంచాలి. అంతేగానీ చవకబారు వ్యాఖ్యలు చేసి స్థాయిని మరింత తగ్గించుకోవద్దని సూచిస్తున్నా అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు...

# ఈసీ అనుమతి



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర దశాబ్ది అవతరణ వేడుకలకు కేంద్ర ఎన్నికల సంఘం అనుమతించింది. జూన్ 2న సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో అవతరణ వేడుకలను నిర్వహించనున్నారు. ఆ రోజున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గన్ పార్కులో అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పిస్తారు. అవతరణ వేడుకలకు ఈసీ నుంచి అనుమతి లభించిన నేపథ్యంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి జూన్ 2న నిర్వహించాల్సిన కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. వేడుకలకు తగిన ఏర్పాట్లు చేయాలని వివిధ శాఖలను ఆదేశించారు. సీఎం ముందుగా గన్ పార్క్ ను సందర్శించి తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద అమరవీరులకు నివాళులర్పిస్తారన్నారు. ఈ సందర్భంగా పరేడ్ గ్రౌండ్ వద్ద చేపట్టాల్సిన ఏర్పాట్లపై అధికారులకు సీఎస్ దిశానిర్దేశం చేశారు. ప్రముఖులు ప్రయాణించే మార్గాలలో అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని, పార్కింగ్ స్థలాలను కేటాయించేటప్పుడు ట్రాఫిక్ రూట్ మ్యాప్‌ను సిద్ధం చేసి ట్రాఫిక్ కు అంతరాయం కలుగకుండా జాగ్రత్తలు చేపట్టాలని పోలీసు శాఖను ఆదేశించారు.

## బెంగళూరు రేవ్‌పార్టీ కేసులో

# కీలక పరిణామం

## ముగ్గురు పోలీసులపై వేటు

బెంగళూరులోని జీఆర్ ఫామ్‌హౌస్‌లో జరిగిన రేవ్ పార్టీ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసు విచారణలో భాగంగా హెబ్బగోడి పీఎస్‌కు చెందిన ముగ్గురు పోలీసులపై వేటు పడింది. ఏఎస్సై నారాయణ స్వామి, కానిస్టేబుళ్లు గిరీశ్, దేవరాజును సస్పెండ్ చేస్తూ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. రేవ్ పార్టీ గురించి తెలిసినప్పటికీ.. విధుల్లో నిర్లక్ష్యం వహించినందుకు గానూ వారిని సస్పెండ్ చేశారు. అనేకల్ ఏఎస్పీ మోహన్ కుమార్, ఇన్‌స్పెక్టర్ అయ్యన్న యాదవ్‌లకు నోటీసులు జారీ చేశారు. మరో ఇద్దరు పోలీసులకు మెమోలు జారీ చేశారు. కాగా, బెంగళూరు రేవ్ పార్టీ ఇటీవల దేశవ్యాప్తంగా సంచలనంగా మారింది. సన్‌సెట్ టు సన్‌రైజ్ విక్టరీ పేరుతో నిర్వహించిన ఈ పార్టీకి 150 మంది హాజరవ్వగా.. వీరిలో 105 మంది మాత్రమే పట్టుబడ్డారు. మిగిలివారు తప్పించుకున్నారు. ఈ కేసులో 14.40 గ్రాముల ఎండీఎంఏఈ పిల్స్, 1.16 గ్రాముల ఎండీఎంఏ క్రిస్టల్, 5 గ్రాముల కొకైన్ స్వాధీనం చేసుకున్నారు.

## పరువునష్టం కేసులో...


# మేధాపాట్కర్‌ను దోషిగా తేల్చిన కోర్టు



న్యూఢిల్లీ: హక్కుల కార్యకర్త, నర్మదా బచావో ఆందోళన్ నేత మేధా పాట్కార్ చిక్కుల్లో పడ్డారు. ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వినయ్ కుమార్ సక్సేనా వేసిన పరువునష్టం కేసులో ఆమెను దోషిగా నిర్ధారిస్తూ సాకేత్ కోర్టు మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ రాఘవ్ శర్మ శుక్రవారంనాడు తీర్పు చెప్పారు. చట్టం ప్రకారం, క్రిమినల్ డిఫమేషన్ కేసులో దోషిగా తేలినందున ఆమెకు రెండేళ్ల జైలు లేదా జరిమానా, లేకుంటే రెండూ పడే అవకాశం ఉంటుంది. మేధాపాట్కర్‌కు, ఢిల్లీ ఎల్జీకి మధ్య 2000 నుంచి న్యాయపోరాటం జరుగుతోంది. తనపైన, నర్మదా బచావో ఆందోళన్ (ఎన్‌బీఏ)కు వ్యతిరేకంగాను అడ్వర్‌టైజ్‌మెంట్లు పబ్లిష్ చేరానని వీకే సింగ్‌పై ఆమె కేసు పెట్టారు. అప్పట్లో వీకే సక్సేనా అహ్మదాబాద్‌కు చెందిన నేషనల్ కౌన్సిల్ ఫర్ సివిల్ లిబర్టీస్ అనే ఎన్జీఓకు చీఫ్‌గా ఉన్నారు. సక్సేనా సైతం ఒక టీవీ ఛానెల్‌లో మేధాపాట్కర్ తన పరువుకు భంగం కలిగించే వ్యాఖ్యాలు చేశారని, పరువునష్టం కలిగించే విధంగా పత్రికా ప్రకటనలు చేశారని ఆరోపిస్తూ రెండు కేసులు పెట్టారు.

## ముస్లిం మహిళలను...

# లక్ష్యం చేసుకుంటున్నారు



హైదరాబాద్: ఓటింగ్ ప్రక్రియలో ముస్లిం మహిళలను బిజెపి కావాలని లక్ష్యం చేసుకుంటోందని మజ్లీస్ పార్టీ అధ్యక్షుడు అసదుద్దీన్ ఓవైసీ ఆరోపించారు. బిజెపి ఢిల్లీ యూనిట్ బురఖా ధరించిన ఓటర్లను సక్రమంగా పరిశీలించాలని కోరింది. "బురఖా ధరించిన ఓటర్లను ప్రత్యేకించి పరిశీలించాలని(స్పెషల్ చెక్ )ఎన్నికల సంఘాన్ని కోరింది. తెలంగాణ లోక్ సభ ఎన్నికలప్పుడు వారి అభ్యర్థులు ముస్లిం మహిళా ఓటర్లను పరిశీలన పేరిట అవమానించారు. ప్రతి ఎన్నికల్లోనూ బిజెపి ఏదో ఒక కారణంతో ముస్లిం మహిళలను వేధిస్తోంది" అని అసదుద్దీన్ ఓవైసీ తెలిపారు. దీనికి ముందు ఢిల్లీ బిజెపి ప్రతినిధి బృందం ఎన్నికల ప్రధానాధికారిని(సిఈవో)ను బుధవారం కలిసింది. మే 25న జరిగే ఎన్నికల్లో బురఖా ఓటర్లను బాగా పరిశీలించాలని(థరో వెరిఫికేషన్) చేయాలని కోరింది. ఆ పరిశీలన ప్రక్రియను మహిళా అధికారిణిలతో జరిపించాలని కూడా పేర్కొంది.

## ప్రశాంత్ కిషోర్...

# బీజేపీ ఏజెంట్

## : తేజస్వి యాదవ్



న్యూఢిల్లీ: రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్‌కు ఎన్నికల వ్యూహంలో భాగంగా కాషాయ పార్టీ నిధులు సమకూ రుస్తోందని ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ ఆరోపి ంచారు. ప్రశాంత్ కిషోర్‌ను బీజేపీ ఏజెంట్‌గా ఆయన అభివర్ణిం చారు. తేజస్వి యాదవ్ శుక్రవారం పట్నాలో విలేకరులతో మాట్లాడారు. బీజేపీ ఓటమి బాట పట్టడంతో మూడు, నాలుగు దశల పోలింగ్ అనంతరం ప్రశాంత్ కిషోర్‌ను రప్పించారని అన్నా రు. జేడీయూ జాతీయ ఉపాధ్యక్షుడిగా ప్రశాంత్ కిషోర్‌ను నియమించానని నితీష్ కుమార్ కేంద్ర హోంమంత్రి అమిత్ షా సమక్షంలో ప్రకటించినా ఇప్పటి వరకూ అమిత్ షా కానీ, ప్రశాంత్ కిషోర్ కానీ తోసిపుచ్చలేదని చెప్పారు. ప్రశాంత్ కిషోర్ మొదటి నుంచీ బీజేపీతో సన్నిహి తంగా వ్యవహ రించారని తెలిపారు. ఆయన ఏ పార్టీలో చేరినా ఆ పార్టీ తుడిచిపెట్టు కుపోతుందని అన్నారు. ప్రశాంత్ కిషోర్ తన సొంత పార్టీ జిల్లా అధ్యక్షులకు వేతనాలు చెల్లిస్తూ కొనసాగిస్తున్నారని, బీజేపీ కూడా ఇలా చేయదని తేజస్వి యాదవ్ అన్నారు.

# ఎంపీ పదవికి రాజీనామా చేసే ప్రసక్తే లేదు : స్వాతి మలివాల్



న్యూఢిల్లీ: లోక్‌సభ ఎన్నికల వేళ ఢిల్లీలో అధికార ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీ స్వాతి మలివాల్ పై దాడి వ్యవహారం దేశ రాజకీయాల్లో సంచలనంగా మారింది. ఈ నెల 13వ తేదీన సీఎం నివాసంలో కేజ్రీవాల్ వ్యక్తిగత సహాయకుడు బిభవ్ కుమార్ తనపై దాడి చేశాడని స్వాతి మలివాల్ ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. ఈ కేసులో బిభవ్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. అయితే, ఈ వ్యవహారంతో రాజ్యసభ పదవిని వదులుకోవాలంటూ స్వాతిపై ఒత్తిడి పెరుగుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ముఖ్యంగా ఓ లాయర్ కోసం స్వాతిని రాజీనామా చేయాల్సిందిగా ఆప్ నేతలు ఒత్తిడి తెస్తున్నారంటూ జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి. ఈ వార్తలపై తాజాగా స్వాతి మలివాల్ స్పందించారు. తాను ఎంపీ పదవికి రాజీనామా చేసే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. గురువారం మీడియాతో మాట్లాడిన స్వాతి.. 'ఎంపీ సీటు కావాలంటే నన్ను అడిగి ఉండాల్సింది. కావాలంటే నా ప్రాణాలైనా ఇచ్చేసేదాన్ని. ఎంపీ సీటు చాలా చిన్న విషయం. నేను ఏ రోజూ పదవుల కోసం ఆశపడలేదు. పార్టీ కోరితే రాజ్యసభకు సంతోషంగా రాజీనామా చేసేదాన్ని. ఇప్పుడు రాజీనామా చేయను. వారు నా క్యారెక్టర్‌ను కించపర్చారు. బీజేపీ ఏజెంట్‌గా ముద్రవేశారు. నేను ఇప్పుడు ఎంపీ పదవి నుంచి తప్పుకోను మరింత కష్టపడి పనిచేస్తా' అని స్వాతి తేల్చి చెప్పారు. '2006లో నేను ఎవరికీ తెలియనప్పుడు ఈ వ్యక్తులతో కలిసి పనిచేశాను. ఇంజినీరింగ్ జాబ్ వదులుకుని మరీ వీళ్లతో చేరాను. అప్పట్లో ముగ్గురం మాత్రమే ఉండేవాళ్లం.

అప్పటి నుంచి ఎలాంటి పదవులూ ఆశించకుండా పనిచేశా. క్షేత్రస్థాయిలో కూడా పని చేశా. ఇన్నేళ్లల్లో అనేక కార్యక్రమాలు నిర్వహించా. ఏ పదవీ లేకపోయినా నేను పని చేయగలను. ఇప్పుడు నేను రాజీనామా చేయను' అని స్వాతి స్పష్టం చేశారు.

# కవిత బెయిల్ పిటిషన్ విచారణ వాయిదా



న్యూఢిల్లీ: ఢిల్లీ లిక్కర్ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత దాఖలు చేసిన బెయిల్ పిటిషన్లపై శుక్రవారం ఢిల్లీ హైకోర్టులో విచారణ జరిగింది. ఈ బెయిల్ పిటిషన్లపై ఈడీ కౌంటర్ దాఖలు చేసింది. ఈ కేసులో వాదనలు వినిపించేందుకు సిద్ధంగా ఉన్నామని ఈడీ తరఫు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. మరోవైపు సీబీఐ కేసులో బెయిల్ పిటిషన్లపై ఈ నెల 27న కౌంటర్ దాఖలు చేస్తామని సీబీఐ తెలిపింది. జూన్ 7న ఛార్జిషీటు దాఖలు చేయనున్నట్లు వెల్లడించారు. ఈడీ కేసులో, కవిత బెయిల్ పిటిషన్‌పై వాదనలను హైకోర్టు సోమవారానికి వాయిదా వేసింది. ఆదివారం సాయంత్రం లోపు కౌంటర్‌కు సంబంధించిన వివరాలు కవిత న్యాయవాదికి ఇవ్వాలని హైకోర్టు ఈడీని ఆదేశించింది. అనంతరం వాదనలను సోమవారానికి వాయిదా వేసింది. ఇదిలా ఉండగా ఈడీ, సీబీఐ కేసుల్లో తనకు బెయిల్ నిరాకరిస్తూ ట్రయల్ కోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ కవిత హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.


# బిజెపికి 400కు పైగా సీట్లు ఎట్లా వస్తాయి? : ఖర్గే



హైదరాబాద్: ప్రతి చోట ఓడుతున్న బిజెపి పార్టీకి 400కు పైగా సీట్లు ఎలా వస్తాయని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రశ్నించారు. ఇండియా బ్లాక్ కు మెజారిటీ రాబోతోందని ఆయన అన్నారు. తన హోంటౌన్ కలబురగిలో ఆయన ప్రజలతో మాట్లాడుతూ ఇండియా కూటమికి అనుకూల పరిస్థితులు ఉన్నాయని అన్నారు. ఇది ప్రధాని నరేంద్ర మోడీ, ప్రజలకు మధ్య జరుగుతున్న ఎన్నికలని ఆయన అన్నారు. ఎందుకంటే దేశంలో నిరుద్యోగం పెరిగిపోతోందన్నారు. పైగా భారత ప్రజాస్వామ్యం, రాజ్యాంగంపై పెద్ద దాడి జరుగనున్నదని ఆయన హెచ్చరించారు. బిజెపి రాజ్యాంగ సంస్థలను దుర్వినియోగం చేసి పాలిస్తోందన్నారు. అందుకనే ప్రజలు ఇండియా కూటమిని గెలిపించి బిజెపికి షాక్ ఇవ్వబోతున్నారని అన్నారు. అందుకనే ఇండియా కూటమి సానుకూలతలు ఎక్కువ ఉన్నాయన్నారు. బిజెపి తిరిగి అధికారంలోకి రాకుండా ఆపగలిగే సామర్థ్యం ఇండియా కూటమికే ఉందన్నారు. జూన్ 4 వరకు ప్రజలు ఆగాలని ఆయన అన్నారు. ఎన్నికల ఫలితాల ఆధారంగానే తమ తదుపరి కార్యాచరణ ఉంటుందని తెలిపారు. తన లెక్క (అంచనా) ప్రకారం బిజెపి ప్రతి రాష్ట్రంలో ఓడుతోందన్నారు. ఈసారి కాంగ్రెస్ సీట్లు పెరుగుతాయని కూడా ఆయన తెలిపారు. ఇండియా బ్లాక్ కు ఎక్కువ సీట్లు రాబోతున్నాయన్న సూచనలు కనిపిస్తున్నాయని ఆయన చెప్పారు.

## రజనీకాంత్‌కు

# దుబాయ్ గోల్డెన్ వీసా!



అబూ ధాబీ: సూపర్ స్టార్ రజనీకాంత్ కు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) గోల్డెన్ వీసా ఇచ్చింది. ఈ విషయాన్ని రజనీకాంత్ స్వయంగా సోషల్ మీడియాలో తెలిపారు. తనకు ఈ గౌరవాన్ని అందించిన యూఏఈ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. వివిధ దేశాల, వివిధ రంగాలలో అసాధారణ ప్రతిభ కనబరిచిన వారికి 10 ఏళ్ల కాలపరిమితితో ఈ ప్రత్యేక వీసాను యూఏఈ అందిస్తుంది. 2019 నుంచి ఈ గోల్డెన్ వీసా అందిస్తోంది. ఈ రకం వీసాలు అందుకున్న వారిలో షారూఖ్ ఖాన్, సంజయ్ దత్, అల్లు అర్జున్, త్రిష, అమలాపాల్, మోహన్ లాల్, మమ్ముట్టి, టివినో థామస్, దుల్కర్ సల్మాన్, ఉపాసన ఉన్నారు. ఈ జాబితాలో ఇప్పుడు రజనీకాంత్ కూడా చేరారు.

## సంపాదకీయం

# నూతన ప్రభుత్వం ముందున్న అంతర్జాతీయ సవాళ్లు...!

18వ పార్లమెంట్ ఏర్పాటుకు సుదీర్ఘకాలం పాటు జరుతున్న సాధారణ ఎన్నికలు 01 ఏప్రిల్ నుంచి 01 జూన్ 2024 వరకు కొనసాగుతున్నాయి. జూన్ 04న ఫలితాలు వెలువడి నూతన ప్రభుత్వం ఏర్పడనుంది. నూతనంగా ఏర్పడనున్న కేంద్ర ప్రభుత్వానికి పలు జాతీయ అంతర్జాతీయ సమస్యల మాలలు ఎదురు చూస్తూ సవాళ్లు విసురుతున్నాయి. అంతర్జాతీయ వేదికలో యూఎస్ పరిస్థితి ముందు నుయ్యి వెనుక గొయ్యి చందంగా మారి, అమెరికా పరువుప్రతిష్టలను ప్రశ్నార్థకం చేస్తున్నాయి. యువభారతంలో ఉద్యోగ ఉపాధుల కల్పన, సంక్షేమ పథకాలతో పాటు సమ్మిళిత సమగ్రాభివృద్ధికి సమతుల్యంగా బాటలు వేయడం, ప్రైవేటీకరణతో పాటు పెట్టుబడుల ఉపసంహరణలు, దేశీయ వలసల కట్టడి, పేదరిక నిర్మూలన, నైపుణ్య యువత సృష్టి, పారిశ్రామిక ప్రగతి లాంటి పలు సమస్యల రాజ్యమేలుతున్న వేళ నూతన ప్రభుత్వానికి అనేక సవాళ్లు ఎదురుకానున్నాయి. రష్యా – ఉక్రెయిన్ యుద్ధం 24 ఫిబ్రవరి 2022 నుంచి గత 29 మాసాలుగా భీకరంగా కొనసాగుతున్న నేపథ్యంలో ఉక్రెయిన్‌కు వెన్ను దన్నుగా ఉంటూ వస్తున్న ప్రపంచ ఆర్థిక, మిలిటరీ శక్తిగా పేరొందిన అగ్ర అమెరికా నేడు తీవ్రమైన సందిగ్ధంలో పడి కొట్టుమిట్టాడుతున్నది. ఈ విషయంలో అమెరికన్ సమాజంతో పాటు యూఎస్ పాలకులు విభిన్న రకాలైన వాదనలు చేస్తూ జో బైడెన్‌ను ఇరకాటంలోకి నెడుతున్నారు. యుద్ధ ముగింపు కోసం ఎదురు చూస్తున్న యూఎస్ ప్రభుత్వం ఉక్రెయిన్‌కు పూర్తి చేయూత అందించలేక, రష్యా ఆదిపత్యాన్ని సహించలేకుండా కుడితిలో పడిన ఎలుక వలె కొట్టుమిట్టాడుతున్నది. గత 7 మాసాలుగా జరుగుతున్న ఇజ్రాయిల్ – హమాస్ యుద్ధంలో ఇజ్రాయిల్‌ను వారించినప్పటికీ అది కాల్పుల విరమణకు ముందుకు రాకపోవడంతో ఇజ్రాయిల్‌కు ఆయుధాలు, ఆర్థిక సహాయం అందించడం పూర్తిగా విరమించకుండా సందిగ్ధంలో సతమతమవుతున్నది. ఈ రెండు యుద్ధాల విషయంలో అమెరికా కడు దయనీయ స్థితిలో ఉంటూ ఏం చేయాలో పాలుపోక దయనీయమైన స్థాయికి చేరింది. నేడు అమెరికా ఆధిపత్యానికి గండి కొడుతూ పెను సవాళుగా ఈ రెండు యుద్ధాలు నిలుస్తున్నాయి. ఇండో – పసిఫిక్ ప్రాంత ఆదిపత్య విషయంలో అమెరికా ఒక అడుగు వెనక్కి వేసి చైనాతో చర్చలు జరపడం, థైవాన్ విషయంలో చైనాకు అడ్డురామనే పరోక్ష సంకేతాలు ఇవ్వడం, జనవరి 2024లో జరుగనున్న "క్వాడ్ (ఆస్ట్రేలియా, ఇండియా, జపాన్, యూఎస్)" దేశాల కూటమి సమావేశం నిరవధికంగా వాయిదా పడడం కూడా యూఎస్ విపరీత ఆలోచనలకు అద్దం పడుతున్నాయి. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో 04 జూన్ 2024న ఏర్పడనున్న కొత్త ప్రభుత్వం తనదైన దౌత్య విధానాలను ప్రకటించాల్సి ఉన్నది. అమెరికా ఎన్నికల్లో జో బైడెన్, ట్రంప్‌ల్లో ఎవరు గెలుస్తారనే అంశం మీద మన భారత దౌత్య నీతి ఆధారపడి ఉంటుంది. కొత్తగా భాజపా నేతృత్వ ఎన్‌డిఏ అధికారాన్ని చేజిక్కించుకున్నట్లయితే నరేంద్ర మోదీ ట్రంప్ పార్టీ గెలుపును ఆశించవచ్చని విదేశీ వ్యవహారాల నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇండో – పసిపిక్ ప్రాంత ఆదిపత్యానికి ఏర్పడిన 'క్వాడ్' కూటమితో పాటు ఆస్ట్రేలియా, యూకె, యూఎస్‌లు కలిసి 'అకుస్' కూటమిని కూడా ఏర్పరచవచ్చని సంకేతాలు వెలువడుతున్నాయి. ప్రస్తుతం అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ కలిగిన 5వ దేశంగా ఆసియా ఖండంతో పాటు ప్రపంచ దేశాల దృష్టిని ఆకర్షిస్తున్న భారతం 2030 నాటికి మూడవ స్థానానికి చేరాలని కలలు కంటున్నది. ఈ కలలు సాకారం కావడానికి కొత్తగా ఏర్పడనున్న ప్రభుత్వం తన సామర్థ్యాలను రుజువు చూసుకోవలసి ఉంటుంది. ఆర్‌సిఈపి (రిజినల్ కాంప్రహెన్సివ్ ఎకనమిక్ పార్ట్‌నర్‌షిప్)కు దూరంగా ఉండడంతో పాటు యూకె, యూరోపియన్ యూనియన్‌లతో 'పరిమిత స్నేహం' చేయడం కూడా భారత అభివృద్ధికి కొంత విఘాతాన్ని కలిగించవచ్చు. గత కొన్ని మాసాలుగా వేసిన అంచనాల ప్రకారం బహుళజాతి కంపెనీల పెట్టుబడులు చైనా నుంచి ఇండియాకు మారవచ్చనే అంశంలో వేగంగా ముందడుగులు పడడం లేదు. చమురు ఉత్పత్తి దేశాలతో సమన్వయం, అంతర్జాతీయ వేదికపై చేసిన వాగ్దానాలను నిలుపుకునేందుకు 2070 నాటికి జీరో ఉద్గార దేశంగా అవతరించడం లాంటి సవాళ్లను ధీటుగా ఎదుర్కొనే ప్రభుత్వం ఏర్పడితేనే భారత పరువు ప్రతిష్టలు విశ్వ స్థాయిలో ఇమడించబడతాయని స్పష్టం చేస్తున్నారు. ప్రపంచ అగ్రగామి దేశాల సరసన భారతం నిలవడానికి కొత్త ప్రభుత్వం మరింత ఆలోచనలను, నవ్య పథాన కృషిని చేయాల్సి ఉంటుంది. మన ఇరుగు పొరుగు దేశాలతో సత్సంబంధాలను నెలకొల్పుకుంటూ ప్రాంతీయ శాంతి స్థాపనకు కృషి చేయాలి. అధికారం పూల బాట కాదని, అదో దేశ పరువును నిలిపే మహత్తర బాధ్యతని నూతన పాలకులు ఒళ్లు దగ్గర పెట్టుకొని మెదడుకు పదును పెట్టి ఐరాస భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం పొందే దిశగా ధైర్యంగా, సగర్వంగా అడుగులు వేయాలని భారతీయ పౌర సమాజం కోరుకుంటున్నది.

# ప్రజలకు వీలైనంత మేర మెరుగైన చికిత్స అందించండి

## - మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్






**జిల్లా బ్యూరో మేడ్చల్ మల్కాజ్గిరి (గరుడ వార్త) :** ప్రభుత్వ ఆసుపత్రులలో అందుబాటులో ఉన్న వనరులను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుంటూ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ ఆదేశించారు. శుక్రవారం రోజున కలెక్టరేట్ లోని వీసీ మీటింగ్ హాల్లో వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా జిల్లాలో ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై సమీక్ష నిర్వహించారు. ఒక్కొక్క విభాగాల వారీగా సమీక్షిస్తూ ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా సాధారణ ప్రసవాలు, సీజేరియన్ ఎంత మేరకు జరుగుతున్నాయని తెలుసుకున్నారు. సిజేరియన్ (సి సెక్షన్) తగ్గించాల న్నారు. జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ తప్పనిసరిగా ప్రభుత్వ మరియు ప్రైవేటు ఆసుపత్రులను సందర్శించి సి సెక్షన్ ఆడిట్ నిర్వహించాలన్నారు.బస్తీ దవాఖానా లో మెడిసిన్ అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. స్క్రీనింగ్ పరీక్షలు ఏ విధంగా జరుగుతున్నాయని, ఏలా నిర్వహిస్తున్నారని తెలుసుకున్నారు. ఇప్పటివరకు ఆరోగ్యశ్రీ క్రింద ఎన్ని కేసులు వచ్చాయని ఆరా తీశారు.108 వెహికల్స్ పని తీరు గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. స్క్రీనింగ్ పరీక్షలు తదుపరి బస్తీ దవాఖానా, పిహెచ్ సి లలో హైపర్ టెన్షన్, షుగర్ మందులను పంపిణీ గురించి, నెలకి ఎంతమంది తీసుకుంటున్నారని అధికారులు వివరించారు . మందులు తీసుకొని వారికి అవగాహన కల్పించి ప్రభుత్వం వారు ఫ్రీగా మందులు ఇస్తున్నారని ప్రజలకు తెలియజేయాలని తెలిపారు. జిల్లా లో ఆర్ బి ఎస్ కే టీముల పని తీరు గురించి సంబంధిత అధికారులు వివరించారు. ఎన్ డి సి, ఇమ్యునైజేషన్ ,మాత ఆరోగ్య సేవలు మరింత బలోపేతం చేయాలన్నారు. బర్త్ ప్లానింగ్, కాన్పుల సంఖ్య ఎన్ సి డి, టెలికన్సల్టేషన్ సేవల పై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. 100% గర్భిణీ స్త్రీలు ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ ప్రసవాలకు వెళ్లేలా వైద్య అధికారులు ప్రోత్సహించాలన్నారు. టి బి రోగులకు అందిస్తున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు . పిహెచ్ సీ లలో వ్యాక్సిన్లు అందుబాటులో ఉంచాలన్నారు. మినీ హబ్స్ ఏర్పాటుగురించి ఆరా తీశారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు చర్యలు తీసుకోవాలని వైద్య శాఖ అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య,జిల్లా వైద్యాధికారి రఘునాథ స్వామి, డిసీహెచ్,ప్రోగ్రాం ఆఫీసర్లు, సూపర్నెంట్,జిల్లా వైద్యాధికారులు, జిల్లా ఇమ్యూనై జేషన్ అధికారి, అధికారులు పాల్గొన్నారు.

# అక్రమంగా నిర్మించిన ప్రహరీ కూల్చేత





**శామీర్ పేట, (గరుడ వార్త) :** ఆరెంజ్ బౌల్ గేటు వద్ద అక్రమంగా నిర్మించిన ప్రహరీ గోడను మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ గౌతం, డిపిఓ వెంకయ్య ఆదేశాల మేరకు శుక్రవారం ఉదయం పంచాయతీ అధికారులు కూల్చివేశారు. మండల కేంద్రం శామీర్ పేట పరిధిలోని సెలబ్రిటీ రిసార్ట్స్, ఆరెంజ్ బౌల్ రెస్టారెంట్, విల్లాలకు వెళ్లే రోడ్డును కొందరుక్రమార్కులు గత హెడాది క్రితం బంద్ చేసి ప్రహరీ గోడను నిర్మించారు. గత కెసిఆర్ ప్రభుత్వంలో ఏడాదికాలంగా స్థానికులకు, విల్లావాసులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని సంబంధిత అధికారులకు విన్నవించిన ఫలితం లేకుండా పోయింది. ఇందులో 104 విల్లాలు, 1200 ప్లాట్ లకు చెందిన యజమానులు దాదాపు 1000 మంది స్థానిక సిబ్బంది నిత్యం ఈ ఆరంజ్ బౌల్ రోడ్డు మార్గాన్ని 25 ఏళ్లుగా రాకపోకలు సాగించేవారు. కాగా కెసిఆర్ ప్రభుత్వంలో కొంతమంది అధికారుల అండదండలతో జయ రెడ్డి, రాజ వెంకటరెడ్డి, మహేష్ రెడ్డిలు దౌర్జన్యంగా ప్రహరీ గోడను నిర్మింప చేసి రోడ్డును బందు చేయించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కావడంతో సెలబ్రిటీ విల్లా ఓనర్స్ మ్యూచువల్లి ఎయిడెడ్ కోఆపరేటివ్ మెయింటనేమ్స్ లిమిటెడ్ నాయకులు రాజశేఖరయ్య, శ్రీరంగారావు, అశోక్, బలవంత రెడ్డి లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి తమ సమస్యలను విన్నవించారు. వెంటనే స్పందించిన రేవంత్ రెడ్డి సమస్యలపై విచారణ చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో సీఎం రేవంత్ రెడ్డి స్పందిస్తూ అక్రమంగా నిర్మించిన ఆరెంజ్ బౌల్ గేటు వద్ద ప్రహారాన్ని కూల్చివేసి రోడ్డు సౌకర్యాన్ని కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వెంటనే జిల్లా కలెక్టర్ గౌతం, డిపిఓ వెంకయ్య లు సంబంధిత పంచాయతీ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో శామీర్ పేట పంచాయతీ కార్యదర్శి మౌనిక తన సిబ్బందితో పోలీస్ బందోబస్తు మధ్య అక్రమంగా నిర్మించిన ప్రహరీ గోడను జెసిబి యంత్రంతోకూల్చివేశారు. కూల్చివేసిన రాళ్లను వెంబడి ట్రాక్టర్లలో అక్కడినుండి తొలగించారు. దీంతో గత ఏడాది కాలంగా ఇబ్బందులు ఎదుర్కొన్న విల్లావాసులు, ప్లాట్ల యజమానులు, స్థానిక సిబ్బంది రాకపోకలు సాగించేందుకు రోడ్డు మార్గం ఏర్పడింది. సెలబ్రిటీ వెల్లాలా సొసైటీ నాయకులు రాజశేఖర్ అయ్యా, శ్రీరంగారావు, అశోక్, బలవంత రెడ్డి, వెళ్ళావాసులు, ప్లాట్ల యజమానులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా కలెక్టర్ గౌతం, డిపిఓ వెంకయ్య లకు ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు.

# ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్ పరిధిలో నిర్మించిన ప్రహరీ గోడను కూల్చివేసిన అధికారులు



**శామీర్ పేట, (గరుడ వార్త) :** ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్ పరిధిలో నిర్మించిన ప్రహరీ గోడను అధికారులు శుక్రవారం కూల్చివేశారు. శామీర్ పేట మండలం బొమ్మరాజ్ పేట పెద్ద చెరువు పరిధిలోని ఎఫ్టీఎల్లో మాజీ మంత్రి మల్లారెడ్డి సర్వే నంబర్ 408 లో 6 ఎకరాల పట్టా భూమిని రెండేళ్ల క్రితం కొనుగోలు చేసి ఏడాది రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. గత ఆరు నెలల క్రితం ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్ లో ఉన్న పట్టా భూమికి ఫ్రీ కాస్ట్ ప్రహరీ గోడను నిర్మింపజేశారు. ఈ ఆరెకరాల పట్టా భూమి ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్ లోకి వచ్చింది. కాగా బఫర్ జోన్ ఎఫ్ టి ఎల్ పరిధిలో ఉన్న మాజీ మంత్రి మల్లారెడ్డి ప్రహరీ గోడ నిర్మించి అక్రమాలకు పాల్పడుతున్నట్లు పలువురు జిల్లా కలెక్టర్, ఇరిగేషన్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. స్పందించిన జిల్లా కలెక్టర్ గౌతమ్ పెద్ద చెరువు పరిధిలోని ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్ లో అక్రమంగా నిర్మించిన ఫ్రీ కాస్ట్ ప్రహరీ గోడను కూల్చివేయాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో డి ఎల్ పి ఓ సమ్మిరెడ్డి ఆధ్వర్యంలో రెవెన్యూ, ఇరిగేషన్ శాఖ అధికారులు, పంచాయతీ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది జెసిబి యంత్రాలతో బొమ్మరాజుపేట పెద్ద చెరువు సమీపంలోని మాజీ మంత్రి మల్లారెడ్డి నిర్మించిన ఫ్రీకాస్ ప్రహరీ గోడను కూల్చివేశారు. అలాగే 407, 408 సర్వే నెంబర్లలో 2019లో పోలీస్ శాఖకు చెందిన నలుగురు విజిలెన్స్, ఇంటలిజెన్స్ అధికారులు వెయ్యి గజాల చొప్పున కొనుగోలు చేసి ప్రహరీ నిర్మించారు. మాజీ మంత్రి మల్లారెడ్డి నిర్మించిన ప్రహరీ గోడతో పాటు పోలీస్ అధికారుల ప్రహరీ గోడలను సైతం కూల్చివేశారు. డి ఎల్ పి ఓ సమ్మిరెడ్డి, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ కుమార్, పంచాయతీ కార్యదర్శులు విజయ్ కుమార్, శ్రీనివాస్, దేవేందర్ రావు, శ్రీనివాస్ రెడ్డి లతో పాటు పంచాయతీ సిబ్బంది ఈ కుల్చివేతలలో పాల్గొన్నారు.

# మజీద్ పూర్ ప్రజయ్ హెూమ్స్ లో వరసగా చోరీలు


**శామీర్ పేట, (గరుడ వార్త) :** తాళాల్లో ఉన్న ఇల్లే టార్గెట్ చేస్తూ దొంగతనాలకు దిగబడుతున్న దొంగలు. మజీద్పూర్, అలియాబాద్ గ్రామ పరిధిలోని ప్రజే హెూమ్స్ లో గుర్తు తెలియని దొంగలు చోరీకి పాల్పడిన సంఘటన శామీర్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం రాత్రి చోటుచేసుకుంది. తాళం వేసిన ఇళ్లనే లక్ష్యంగా పెట్టుకొని పోలీసులకు సవాలు విసురుతున్న దొంగలు. గత మూడురోజుల క్రితం ప్రజయ్ హెూమ్స్ కాలనీలో అనిల్ కుమార్ యాదవ్ అనే యజమాని ఇంటికి తాళం వేసి ఓ విందుకు వెళ్లి తిరిగి 10 గంటలకు వచ్చేసరికి గుర్తుతెలియని దొంగలు 12 తులాల బంగారం, 68 వేల రూపాయల నగదును చోరీ చేశారు. ఈ సంఘటన మరువకముందే కాలనీలో మరోచోట శ్రీనివాస్, షఫీ అనే మరో ఇద్దరి ఇండ్లలో 30 తులాల బంగారం, నగదును, సెల్ ఫోన్ చోరీ చోరీ చేశారు. వరసగా చోరీలు జరగడంతో కాలనీవాసులు బెంబేలెత్తుతున్నారు. ఈ సమాచారం అందుకున్న శామీర్ పేట పోలీసులు సీసీ కెమెరాలలో ఆధారాలు సేకరించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



# పెద్ద చెరువును మినీ ట్యాంక్ బండ్‌గా తీర్చిదిద్దాలంటూ ముఖ్యమంత్రికి విన్నపం

## - ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన మాజీ జెడ్పిటిసి బాలేష్

**శామీర్ పేట్, (గరుడ వార్త) :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని శుక్రవారం శామీర్ పేట మాజీ జెడ్పిటిసి బాలేశ్ నగరంలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. మండలంలో ఉన్న సమస్యలపై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లుగా ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి బాలేష్ మాట్లాడుతూ... శామీర్ పేట పెద్ద చెరువును మీని ట్యాంక్ బండ్ గా తీర్చిదిద్దే విధంగా అధికారులు చర్యలు చేపట్టేలా చూడాలని ముఖ్యమంత్రిని కోరినట్లుగా తెలిపారు కోరినట్లు తెలిపారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన జిల్లా అదనపు కలెక్టర్



**శామీర్ పేట, (గరుడ వార్త) :** మండల కేంద్రం శామీర్ పేటలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి శుక్రవారం సాయంత్రం సందర్శించారు. శామీర్ పేట రైతు సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి పనితీరును అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రంలో రైతులకు ఏమైనా ఇబ్బందులు ఉన్నాయని అధికారులను, సిబ్బంది తోపాటు రైతులను అడిగి తెలుసుకున్నారు ఈ కేంద్రంలో సిబ్బంది పనితీరు ఎలా ఉందని ఆయన నేరుగా రైతులని అడిగి తెలుసుకున్నారు.

# ధాన్యాన్ని త్వరగా తరలించాలి

### - లారీల సంఖ్య పెంచాలి
### - కొనుగోలు కేంద్రాల పరిశీలనలో
### కలెక్టర్ అనురాగ్ జయంతి



**రాజన్న సిరిసిల్ల:** కొనుగోలు కేంద్రాల్లో సేకరించిన ధాన్యాన్ని త్వరగా తరలించాలని కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. చందుర్తి మండలంలోని మర్రిగడ్డ, మల్యాల, రుద్రంగి మండలకేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ తో కలిసి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆయా కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కుప్పలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఎన్ని ఎకరాల్లో సాగు చేశారు.? ఎంత దిగుబడి వచ్చింది.? ఖరీఫ్ లో ఎంత.? యాసంగిలో ఎంత దిగుబడి వచ్చిందో అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రాల వసతుల పై ఆరా తీశారు. వరి కాకుండా ఇతర పంటలు సాగు చేస్తున్నారా. లేదా అని అడిగి తెలుసుకున్నారు. మర్రిగడ్డ కొనుగోలు కేంద్రంలో ధాన్యం కుప్పలు, ధాన్యం కాంటాలు, తేమ యంత్రాలు, రిజిస్టర్లు తనిఖీ చేశారు. ప్యాడీ క్లీనర్లు, టార్పాలిన్లు ఉన్నాయా లేవా అని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను కలెక్టర్ ఆరా తీశారు. అనంతరం కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు వేగంగా పూర్తి చేయాలని, సేకరించిన ధాన్యాన్ని వెంట వెంటనే తరలించాలని సూచించారు. లారీల సంఖ్యను పెంచాలని, రైస్ మిల్లుల్లో అన్ లోడింగ్ త్వరితగతిన చేయాలని ఆదేశించారు. రైతులకు ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని సూచించారు. జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి జితేందర్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల మేనేజర్ జితేంద్ర ప్రసాద్, తహసీల్దార్లు శ్రీనివాస్, శ్రీలత తదితరులు

# 6వ విడత ఎన్నికలకు అంతా సిద్ధం



**న్యూఢిల్లీ, మే 24**దేశ వ్యాప్తంగా జూన్ 1వ రకు మొత్తం ఏడు దశల్లో జరుగుతున్న లోక్ సభ ఎన్నికల్లో ఇప్పటికే 5 దశలు పూర్తైన సంగతి తెలిసిందే. ఆరో దశ ఎన్నికలు శనివారం జరగనున్నాయి. ఆరో దశ లోక్‌సభ ఎన్నికలు దేశ రాజధాని ఢిల్లీతో సహా మొత్తం 7 రాష్ట్రాలు, రెండు కేంద్రపాలిత ప్రాంతాల్లో 58 నియోజకవర్గాలకు జరగనున్నాయి. బీహార్ 8 సీట్లు, హర్యానా 10 సీట్లు, జమ్మూ కాశ్మీర్ 1 సీటు, జార్ఖండ్ 4 సీట్లు, ఢిల్లీ 7 సీట్లు, ఒడిశా 6 సీట్లు, ఉత్తరప్రదేశ్ 14 సీట్లు, పశ్చిమ బెంగాల్ 8 సీట్లకుగానూ.. మొత్తం 889 మంది అభ్యర్థులు పోటీ చేయనున్నారు. లాజిస్టికల్, కమ్యూనికేషన్ అండ్ కనెక్టివిటీకి సంబంధించి అడ్డంకుల కారణంగా గత నెలలో ఎన్నికల సంఘం జమ్ముకశ్మీర్‌లోని అనంతనాగ్–రాజౌరీ లోక్‌సభ స్థానానికి పోలింగ్ తేదీని మే 7 నుంచి మే 25 మార్చింది. ఇక రేపు జరగనున్న ఆరో దశ ఎన్నికలకు ఇప్పటికే ఎలక్షన్ కమిషన్ అన్ని ఏర్పాట్లు చేసింది. మే 25న ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరగనుంది. 6వ దశ ఎన్నికలకు ఉత్తరప్రదేశ్‌లో అత్యధికంగా 14 పార్లమెంటరీ నియోజకవర్గాల నుంచి 470, హర్యానాలో 10 నియోజకవర్గాల నుంచి 370 నామినేషన్లు వచ్చాయి. ఈ దశలో ఒక్కో పార్లమెంటరీ నియోజకవర్గానికి పోటీ చేసే అభ్యర్థుల సగటు సంఖ్య 15 అని పోల్ బాడీ పేర్కొంది. ఏడు దశల ఎన్నికలు పూర్తైన తర్వాత జూన్ 4న ఓట్ల లెక్కింపు జరగనుంది. ఇక అదే రోజు ఫలితాలను కూడా ప్రకటించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేస్తుంది. 8 రాష్ట్రాల్లో 58 నియోజకవర్గాలకు పోలింగ్ జరగనుంది. ఇక ఈ ఆరో దశలో 869 మంది అభ్యర్థులు పోటీలో నిలిచారు. అయితే ఈసారి అందరి దృష్టి ఢిల్లీపైనే ఉంది. హస్తినలో బీజేపీ ముమ్మర ప్రచారం నిర్వహించడం, ఆప్ అధినేత కేజ్రీవాల్ అరెస్టై బెయిల్‌పై బయటకు రావడం లాంటి అంశాలతో ఢిల్లీలో ఎవరు గెలుస్తారన్న ఆసక్తి మరింత పెరిగింది. ఇప్పటికే కేజ్రీవాల్ మీడియా సమావేశాలు నిర్వహించారు

# వైన్స్ షాపులో దొంగలు పడ్డారు

**పెద్దపల్లి**వైన్స్ షాప్ లో దొంగలు పడి లక్ష డెబ్బై వేల రూపాయలు ఎత్తుకెళ్లిన సంఘటన పెద్దపల్లి జిల్లాలో చోటు చేసుకుంది. పెద్దపెల్లి జిల్లా ఓదెల మండల కేంద్రంలోని మల్లికార్జున వైన్ షాపులో రాత్రి ఓ దొంగ వైన్ షాప్ వెనుక వైపున ఉన్నా తలుపులు పగలగొట్టి వైన్ షాపులోకి ప్రవేశించి కౌంటర్ లో ఉన్న 1,70,000 రూపాయల నగదును దొంగ ఎత్తుకెళ్లినట్టు వైన్ షాప్ యజమాని తెలిపారు .ఈ తతంగమంతా అక్కడ ఉన్న సీసీ కెమెరాలలో రికార్డు అయింది. ఉదయాన్నే 10 గంటలకు యజమాని షాపు ఓపెన్ చేసేసరికి వస్తువులన్నీ చిందర వందరగా ఉండడంతో చోరీ జరిగిందని గమనించిన యజమాని పోలీసులకు ఫిర్యాదు చేయగా వెంటనే పోలీసులు సంఘటన స్థలాన్ని, సీసీటీవీ ఫుటేజ్ ను పరిశీలించి యజమాని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. సంఘటన స్థలాన్ని పెద్దపెల్లి ఏసిపి కృష్ణ పరిశీలించి త్వరలోనే దొంగను పట్టుకుంటామని వారు తెలిపారు.

# అలంకారప్రాయంగా కామన్వెల్త్....



కామన్వెల్త్ అనేది.. ఆయా దేశాలు ఎలాంటి లాంఛనప్రాయమైన కట్టుబాట్లు లేకుండా.. సుహృద్భావంతో స్నేహపూర్వకంగా చారిత్రక సంబంధాలను కొనసాగిస్తూ కలిసివుండటానికి గల ఒక మార్గం. కామన్వెల్త్... ప్రపంచంలోని మూడో వంతు జనాభా గల దేశాల కూటమి. ఎన్నో మతాలు, జాతులు, భాషలు, సంస్కృతుల వారు ఇందులో భాగంగా ఉన్నారు. బ్రిటీష్ సామ్రాజ్యం దాని వలస రాజ్యాల స్థాపన ప్రక్రియను ప్రారంభించినప్పుడు, మాజీ బ్రిటిష్ కాలనీల నుండి స్వతంత్ర రాష్ట్రాల ఏర్పాటుకు, గతంలో సామ్రాజ్యంలో భాగమైన దేశాల సంస్థ యొక్క అవసరం ఏర్పడింది.కామన్వెల్త్ దినోత్సవాన్ని అంతకు ముందు 'ఎంపైర్ డే' అని పిలిచేవారు. అప్పటి రాయల్ కామన్వెల్త్ సొసైటి అయిన రాయల్ కలోనియల్ ఇన్స్టిట్యూట్ కెనడియన్ శాఖ 'ఎంపైర్ డే 'జరపాలన్న సూచన చేసింది. ఈ ప్రతిపాధనను 1898 లో కెనడియన్ ఎడ్యుకేషన్ అసోసియేషన్ సమావేశంలో ప్రవేశ పెట్టగా ఏకగ్రీవంగా అమోదించారు. అలా 'ఎంపైర్ డే ' ఓ జాతీయ కార్యక్రమమైనది. 1884 లో, లార్డ్ రోజ్‌బెరీ అనే బ్రిటిష్ రాజకీయ నాయకుడు మారుతున్న బ్రిటిష్ సామ్రాజ్యాన్ని "కామన్వెల్త్ ఆఫ్ నేషన్స్" గా అభివర్ణించాడు. ఇరవయ్యో శతాబ్దం ఆరంభంలో బ్రిటిష్ వలస పాలనలోని పలు దేశాలు స్వాతంత్ర్యం పొందటం ప్రారంభమైంది. ఆ క్రమంలో ఆయా దేశాలకు బ్రిటన్‌కు మధ్య.. ఆయా దేశాల మధ్య సంబంధాలు ఎలా ఉండాలనేందుకు ఒక రాజ్యాంగ బద్ధమైన వ్యవస్థ అవసరమైంది. 1916 మే 24 వ తేదీన యునైటెడ్ కింగ్డమ్ లో తొలిసారిగా 'ఎంపైర్ డే' ను దేశవ్యాప్తంగా జరుపుకున్నారు . 70 వేల స్కూళ్ళు , స్టాక్ ఎక్షేంజ్ వంటి సంస్థలు జెండా వందనం చేసి జాతీయ గీతంను ఆలపించారు. 1921 జనవరిలో 'ఎంపైర్ డే ' ఉద్యమాన్ని వీలైనంతగా ముందుకు తీసుకువెళ్ళాలని భావించిన ' మీథ్ రాయల్ కలోనియల్ ఇన్స్టిట్యూట్ ను లాంచనంగా అహ్వానించారు. ఇన్స్టిట్యూట్ సభ్యులతో ఏర్పాటు చేసిన కమిటీ, మీథ్ బృందము కలిసి ఉద్యమ కార్యక్రమాలను రూపొందించారు. 1927 నుండి 1929 వరకు ఉద్యమ తొలి అధ్యక్షుడుగా మీథ్ కొనసాగాడు. 1901 లో మరణించిన క్వీన్ విక్టోరియా జన్మదినం అయిన మే 24 వ తేదీన ఏటా 'ఎంపైర్ డే' నిర్వహించాలని నిర్ణయించారు. అలా 1931లో 'బ్రిటిష్ కామన్వెల్త్ ఆఫ్ నేషన్స్' ఏర్పడింది. 1931 లో, యునైటెడ్ కింగ్డమ్, కెనడా, ఐరిష్ ఫ్రీ స్టేట్, న్యూఫౌండ్లాండ్, యూనియన్ ఆఫ్ సౌత్ ఆఫ్రికాతో... ఐదు ప్రారంభ సభ్యులతో బ్రిటిష్ కామన్వెల్త్ నేషన్స్ వెస్ట్ మినిస్టర్ శాసనం క్రింద స్థాపించ బడింది. 1931లో 'బ్రిటిష్ కామన్వెల్త్ ఆఫ్ నేషన్స్' ఏర్పడగా, . 1949లో ఆ పేరు నుండి 'బ్రిటిష్' పదాన్ని తొలగించారు. ఆ కూటమిలో చేరటమనేది ఆయా దేశాల ఇష్టాయిష్టాల మేరకే జరుగుతుంది. అలా 53 దేశాలు ఇందులో సభ్యులుగా చేరాయి. చివరిగా చేరిన మొజాంబిక్, రువాండాలకు బ్రిటిష్ వలస రాజ్యంతో ఎలాంటి సంబంధం లేదు. బ్రిటిష్ వలస పాలన నుంచి విముక్తమైన దేశాల కూటమిగా అది మారింది. ఆధునిక కామన్వెల్త్ కూటమి మొదట ఆస్ట్రేలియా, కెనడా, భారత్, న్యూజిలాండ్, పాకిస్తాన్, దక్షిణాఫ్రికా, శ్రీలంక, యూకేలు సభ్య దేశాలుగా స్వతంత్ర దేశాల 'ఫ్రీ అసోసియేషన్' పేరుతో అది ఏర్పడింది. ఆ తరవాత అది 'కామన్వెల్త్ నేషన్స్'గా రూపాంతరం చెందింది. కామన్వెల్త్ కూటమిలో భాగమైన అత్యధిక దేశాలు బ్రిటిష్ సామ్రాజ్య పాలనతో ఏదో విధంగా సంబంధం ఉన్నవే. రవాండా, మొజాంబిక్ లాంటి దేశాలు మాత్రమే వాటికి అతీతం. రవాండా 2009లో, మొజాంబిక్ 1995లో కామన్వెల్త్ దేశాల కూటమిలో భాగమయ్యాయి. అవి గతంలో బ్రిటిష్ పాలనలో లేవు. ప్రపంచ దేశాలన్నింటి విస్తీర్ణంలో పావు భాగాన్ని కామన్వెల్త్ దేశాలే ఆక్రమిస్తున్నాయి. విస్తీర్ణం పరంగా కెనడా కామన్వెల్త్ కూటమిలో తొలిస్థానంలో, ప్రపంచంలో రెండో స్థానంలో ఉంది. ఆస్ట్రేలియా, భారత్‌లు కూడా విస్తీర్ణం పరంగా చాలా పెద్దవి. సమోవా, టువాలు, ఆంటిగ్వా లాంటి చిన్న దేశాలు కూడా కూటమిలో భాగంగా ఉన్నాయి. దాదాపు 790 కోట్ల ప్రపంచ జానాభాలో 260 కోట్ల మంది.. అంటే మూడో వంతు ప్రజలు కామన్వెల్త్ కూటమిలో భాగమైన 53 దేశాల్లోనే జీవిస్తున్నారు. ఈ దేశాల్లో ఎక్కువమంది 30 ఏళ్ల లోపువారే. ఈ కూటమిలో జనాభా పరంగా భారతే అతిపెద్ద దేశం. మొత్తం కామన్వెల్త్ కూటమి దేశాల జనాభాలో సగం భారత్‌లోనే ఉంది. కూటమిలోని 31 దేశాల జనాభా 16 లక్షల కంటే తక్కువే. 2012 దాకా కామన్వెల్త్ కూటమికి ఎలాంటి రాజ్యాంగం లేదు. ఆ తరవాతే ప్రజాస్వామ్యం, లింగ సమానత్వం, శాంతి, భద్రత లాంటి 16 విలువలకు సభ్య దేశాలు కట్టుబడి ఉండాలని తీర్మానించు కున్నాయి. కామన్వెల్త్ సెక్రటేరియట్ లండన్‌లో ఉంది. విద్యా రంగం నుంచి పట్టణ ప్రణాళిక వరకూ అనేక రంగాల్లో కామన్వెల్త్ సంస్థలు కృషి చేస్తున్నాయి. కొన్ని సందర్భాల్లో ఆయా దేశాల్లో ఎన్నికలు సక్రమంగా జరిగేలా చూసేందుకు పరిశీలకులు కూడా హాజరవుతుంటారు. అంతర్జాతీయ వ్యవహారాల్లో ఇతర దేశాల మీద ఆ కూటమి చూపే ప్రభావం ఏదీ లేదనే చర్చ ఉంది. సభ్య దేశాల మధ్య వాణిజ్య సంబంధాల కోసం కామన్వెల్త్ చేస్తున్నదేమీ లేదు. ఇందుకోసం అన్ని దేశాలూ ఏదో ఒక ప్రాంతీయ కూటమి లోనో అంతర్జాతీయ కూటమి లోనో భాగస్వాములుగా ఉన్నాయి. కామన్వెల్త్ అనేది రెండేళ్ల కోసారి కామన్వెల్త్ దేశాల రాజకీయ అధినేతల సమావేశం, నాలుగేళ్లకోసారి కొన్ని పతకాల కోసం క్రీడలను నిర్వహించే అలంకార ప్రాయమైన సంస్థగా మిగిలిపోతున్నదనే విమర్శలు కూడా లేక పోలేదు.

# రాజీలేని పోరాట యోధుడు....



తెలంగాణ ప్రాంతం దశాబ్దాల కాలం నుండి ఉద్యమాలకు ఆలవాలం. నిరంకుశ వాదంపై అలుపెరుగని పోరాటం చేసిన కార్యస్థలం. నిజాం రాచరిక పాలన సాగుతున్న ఆ రోజుల్లో ప్రజలు బానిసలుగా బతికేవారు. నరకం చూసేవారు. ఖాసీం రజ్వీ అనుచరుల అకృత్యాలకు అడ్డూ అదుపూ లేకుండా ప్రజల ధన, మాన ప్రాణాలకు రక్షణ కరువైన దుస్థితి. తెలంగాణ పల్లెల్లో ఒకవైపు భూస్వాములు, రజాకార్ల ఆకృత్యాలపై సాయుధ దళాలు దాడులకు దిగుతుంటే.. మరోవైపు సింగరేణి బొగ్గు గనుల్లో నెలకొన్న దుర్భర పరిస్థితులు కార్మికుల్లో చైతన్యాన్ని కలిగించాయి. ఈ ప్రాంతంలోని దేవులపల్లి శేషగిరిరావు అనే వ్యక్తి ఇల్లందు, కొత్తగూడెం కేంద్రాలుగా బొగ్గు గని కార్మికుల్లో పోరాట చైతన్యాన్ని నింపారు. నిజాం కాలంలోనే కార్మికులను రహస్యంగా సంఘటిత పరిచి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ను స్థాపించారు. భూస్వాములు, పోలీసుల దాడులను తిప్పికొట్టేందుకు శేషగిరిరావు సాయుధ దళానికి నాయకత్వం వహించారు. సాయుధ దళంతో భద్రాచలం ఏరియాలోని నెల్లిపాక అడవుల మీదుగా మణుగూరు వెళ్తున్న క్రమంలో జరిగిన ఎదురుకాల్పుల్లో శేషగిరి దళం నామ రూపాలు లేకుండా పోయింది. ఉద్యమ కారుడు శేషగిరిరావు కాల్చి చంప బడినపుడు శేషగిరి రావు పేరులోని గిరిని తన పేరు ముందుంచుకుని నల్లమల ప్రసాద్, నల్లమల గిరిప్రసాద్‌గా మారి గిరి దళాన్ని ముందుకు నడిపాడు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం పల్లెలకు పరిమితం కాలేదు. బొగ్గు గనుల్లో దుర్భర జీవితాలు అనుభవిస్తున్న కార్మికులు కూడా ఉద్యమంలో పాల్గొన్నారు. ముఖ్యంగా నిజాంకు ముఖ్య అనుచరుడిగా ఉన్న ఖాసీం రజ్వి అనుచరుల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా మడిమ తిప్పని పోరాటాలు కొనసాగించారు. గార్ల, బయ్యారం, ఇల్లందు ప్రాంతాల్లో నిజాంకు వ్యతిరేకంగా ఉద్యమాలు జరిగాయి. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఈ ప్రాంతం మధిర నియోజకవర్గం పరిధిలోకి వచ్చేది. అప్పట్లో మధిర వరంగల్ జిల్లాలో భాగస్వామ్యంగా ఉండేది. మధిర నియోజకవర్గం లోని ప్రతి ఊరు ఆనాటి నిజాంకు వ్యతిరేకంగా పోరాడింది. ప్రధానంగా ఆంధ్ర ప్రాంతంలో బ్రిటిష్ ప్రభుత్వం ఉండడంతో అక్కడి పోరాట ప్రభావం మధిరపై కనిపించేది. ఫలితంగా కమ్యూనిస్టులు ఇక్కడ ఆంధ్ర మహాసభ పేరుతో పెద్ద ఎత్తున ఉద్యమాలు నడిపారు. మధిర లోని అల్లినగరంలో ప్రారంభమైన ఉద్యమం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి నాంది అని చరిత్రకారుల భావన. కమ్యూనిస్టు పార్టీ నేతలు నల్లమల గిరిప్రసాద్, బొమ్మకంటి సూర్యనారాయణ, మల్లు స్వరాజ్యం ఆధ్వర్యంలో ఆనాడు క్యాంపులు నిర్వహించారు. అలా ఆనాటి ప్రజా ఉద్యమాలతో విడదీయ జాలని సంబంధం, అనుబంధం కలిగి ఉన్నాడు నల్లమల గిరి ప్రసాద్. ఖమ్మం శాసనసభ్యులుగా, రాజ్యసభ సభ్యులుగా, సిపిఐ రాష్ట్ర కార్యదర్శిగా, స్వాతంత్ర్య సమరయోధుల స్క్రీనింగ్ కమిటీ చైర్మన్ గా, విశాలాంధ్ర విజ్ఞాన సమితి అధ్యక్షుడిగా, భారత కమ్యూనిస్టు పార్టీ అఖిల భారత డిప్యూటీ జనరల్ సెక్రటరీగా, తెలంగాణ సాయుధ పోరాట యోధునిగా పేరెన్నిక గన్న భారత కమ్యూనిస్టు పార్టీ ఉద్యమం మచ్చలేని మహా నాయకుడు నల్లమల గిరిప్రసాద్. ఖమ్మం జిల్లా, మధిర మండలం, తొండల గోపవరం గ్రామంలో ఏప్రిల్ 6, 1931లో నల్లమల ప్రసాద్ జన్మించాడు. మద్రాస్ కళాశాలలో చదివే సమయంలో ఆంధ్రా మహాసభ కార్యకలాపాల పట్ల ఆకర్శితులయ్యాడు. 1947లో చదువుకు స్వస్తిచెప్పి ఆంధ్రా మహాసభలో, తర్వాత కమ్యూనిస్టుపార్టీలో చేరాడు. నిజాం రాక్షస రజాకారుల మూకలు గ్రామాలపై పడి బీభత్సకాండ జరుపుతుండగా ప్రజలు తిరబడి సాయుధ పోరాటానికి పిలుపునిచ్చిన నేపథ్యంలో తుపాకి చేతబట్టి సాయుధుడయ్యాడు. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ నాయకుడు శేషగిరిరావును కాల్చి చంప బడినపుడు "శేషగిరి రావు" పేరులోని "గిరి"ని తన పేరు ముందుంచుకుని నల్లమల ప్రసాద్, నల్లమల గిరిప్రసాద్‌గా మారి గిరి దళాన్ని నడిపాడు. సాయుధ పోరాటం అనంతరం ఐదు సంవత్సరాల అజ్ఞాత జీవితం గడిపాడు. 1953లో అప్పటి ప్రభుత్వం గిరిప్రసాద్‌పై అనేక కేసులు నమోదుచేసి జైలుకు పంపగా, ఆ కేసులలో ఏదీ రుజువు కాలేదు. గిరి ప్రసాద్ 1953లో ఉద్యమ కమ్యూనిస్టు పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శిగా ఎన్నికై 11 సంవత్సరాల పాటు కొన సాగాడు. 1962లో ఖమ్మం నుండి శాసన సభ్యునిగా ఎన్నికయ్యాడు. కమ్యూనిస్టు పార్టీ చీలిక సమయంలో సిపిఐ బలమైన రాజకీయ శక్తిగా ఎదిగేందుకు విశేష కృషి చేశాడు. 1978లో సిపిఐ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికై 1991 వరకు పని చేశాడు. విశాలాంధ్ర విజ్ఞాన సమితి అధ్యక్షునిగా, 1992నుంచి రాజ్యసభ సభ్యుడుగా పనిచేశాడు. 1992లో సి.పి.ఐ. జాతీయ కార్యదర్శిగా, 1996లో ఉప ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యాడు. స్వాతంత్ర్య సమరయోధుల స్క్రీనింగ్‌కమిటీ చైర్మన్‌గా పనిచేశాడు. కమ్యూనిస్టు సిద్ధాంతాలకు జీవితాంతం కట్టుబడిన నల్లమల గిరిప్రసాద్ 1997, మే 24 న ఈ లోకాన్ని వదిలి వెళ్ళాడు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం పల్లెలకు పరిమితం కాలేదు. బొగ్గు గనుల్లో దుర్భర జీవితాలు అనుభవిస్తున్న కార్మికులు కూడా ఉద్యమంలో పాల్గొన్నారు. ముఖ్యంగా నిజాంకు ముఖ్య అనుచరుడిగా ఉన్న ఖాసీం రజ్వి అనుచరుల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా మడిమ తిప్పని పోరాటాలు కొనసాగించారు. గార్ల, బయ్యారం, ఇల్లందు ప్రాంతాల్లో నిజాంకు వ్యతిరేకంగా ఉద్యమాలు జరిగాయి. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఈ ప్రాంతం మధిర నియోజకవర్గం పరిధిలోకి వచ్చేది.

# బుద్ధుని బోధనలు కాలాతీతం...!



మనిషి పుట్టుకతోనే ఒక మతం ఏర్పడడంతో పెరిగే వయస్సుతో పాటు ఆ మతం తాలూకు నమ్మకాలు అతడి మెదడుపై పెనవేసుకుపోయి, తర్కాన్ని చిదిమేసి మూఢ నమ్మకాలవైపు నడిపిస్తున్నాయి. మనుషులు ఏర్పరుచుకున్న మతంలో మానవత్వం మరుగునపడి, అనునిత్యం గాయపడే మనోభావాల ఆర్తనాదాలు మంటలు రేపుతున్నాయి. తమ మతం ప్రమాదంలో పడిందనే ఆందోళనతో కంపించి పోతున్న మతస్తులు కొందరు, తమ మతమే ప్రపంచాన్ని ఏలాలనే ఉన్మాదం తలకెత్తించుకొని తీవ్రవాదాన్నే ధర్మయుద్ధంగా భావించి దేశాలను అశాంతికి గురిచేసి మరో మతస్తులు మనుషులేనని మరచిపోతున్నారు. ఆయా మత గ్రంథాల్లో పేర్కొన్న దేవుళ్ళ పరాక్రమాలు, గుణగణాలు, ఆలోచనలు నేటి కాలానికి, పరిస్థితులకూ అన్వయిస్తూ చేసే అసమంజస ప్రసంగాలు ఆధ్యాత్మిక వ్యాఖ్యానాలుగా మారిపోతున్నాయి. వీటికి పూర్తి భిన్నంగా మనిషి అతని నడవడిక, ఆలోచన, ఆచరణలే కేంద్రంగా ఏర్పడిన మతం బౌద్ధం. ప్రపంచానికి ప్రేమను కరుణను, అహింసను మొదటిసారిగా అందించిన వాడు బుద్దుడు. కర్మను బట్టి మన బుద్ధి నడుచుకుంటుందనీ ఏ ఆలోచన వచ్చినా, ఆపద కలిగినా, ఉపద్రవం సంభవించినా అది మన కర్మ ఫలితమే అనే భావన హైందవం కలిగిస్తుంటే దానికి భిన్నంగా మనం చేసే ప్రతి కర్మ మన ఆలోచనల ఫలితం అని బౌద్ధం చెబుతుంది. ఈ చిన్న తేడా ఆయా మతాలను అనుసరించే మనుష్యుల మీద, సంఘం మీద పెను ప్రభావం ఎలా చూపిస్తోందో పరిశీలించాల్సిన అవసరం ఉన్నది.

# పాటియాలాలో మోడీ ఎన్నికల ర్యాలీ.. వ్యతిరేకంగా రైతుల ఆందోళనలు

పాటియాలా : మే 23 ప్రధాని నరేంద్ర మోడీ పంజాబ్‌లోని పాటియాలలో ఎన్నికల ర్యాలీ జరగనుంది. పాటియాలలోని పోలో గ్రౌండ్‌లో బహిరంగ సభ జరగనుంది. లోక్‌సభ ఎన్నికల సందర్భంగా పంజాబ్‌లో ఎన్నికల ప్రచారానికి మోడీ వెళ్లడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. ఈ నేపథ్యంలో మోడీ ఎన్నికల ర్యాలీకి వ్యతిరేకంగా సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం) ఆందోళనలు నిర్వహిస్తోంది. ప్రధాని మోడీ ఇప్పటివరకూ పంటకు మద్దతు ధర ప్రకటించలేదని, ఇప్పటికైనా ప్రకటించే దిశగా ఆలోచించాలని, ఈ సందర్భంగా రైతు సంఘాల నేతలతో చర్చించాలని ఎస్‌కెం నేతలు జగ్జిత్ సింగ్ దల్లేవాల్, సర్వన్‌సింగ్ పంధేర్, అమర్జీత్‌సింగ్ మోహ్రీ, మంజీత్‌సింగ్ రారులు పట్టుబడుతున్నారు. ఒకవేళ తమతో చర్చలకు ఆహ్వానించకపోతే మోడీ ప్రచార ర్యాలీ వద్దకు నల్లజెండాలతో తమ నిరసన తెలుపుతామని ఎస్‌కెఎం నేతలు చెప్పారు. కాగా, మరోవైపు బిఎస్ రాజేవాల్, డాక్టర్ దర్శన్‌పాల్, హరీందర్‌సింగ్ లఖోవాల్ నేతృత్వంలోని రైతు సంఘాలు నభా, సర్హింద్, పాత్రన్, రాజ్‌పురా ఇతర మార్గాల ద్వారా పాటియాలలోకి ప్రవేశించాలని నిర్ణయించుకున్నాయి.



## లక్షలాదిమందితో ఇరాన్ అధ్యక్షుని అంతిమయాత్ర...



**టెహరాన్ :** అనుమానాస్పద రీతిలో హెలికాప్టర్ ప్రమాదంలో మరణించిన ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసి అంతిమయాత్ర బుధవారం జరిగింది. లక్షలాదిమంది ప్రజలు ఈ అంతిమయాత్రలో పాల్గని తమ ప్రియతమ నేతకు కడసారిగా నివాళులర్పించారు. తొలుత ఈ ప్రమాదంలో మరణించిన వారి భౌతిక కాయాలను టెహరాన్ యూనివర్శిటీలో వుంచారు. ఇరాన్ మత పెద్ద ఆయతుల్లా అలీ ఖమేని నేతృత్వంలో అక్కడ సంస్మరణ సభ జరిగింది. రైసి గురించి మాట్లాడుతూ ఖమేని ప్రార్ధనలు చేశారు. ఆయన వెళ్ళిన వెంటనే ప్రజలను లోపలకు అనుమతించారు. ఇరాన్ తాత్కాలిక అధ్యక్షుడు మహ్మద్ మొఖ్బర్ ఆ శవపేటిక పక్కనే నిలబడి కంటతడి పెట్టడం కనిపించింది. అమెరికాకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ శవపేటికను బయట ట్రక్కుపై ఎక్కించిన అనంతరం అంతిమయాత్ర ప్రారంభమైంది. భారత్ తరపున ఉప రాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌కర్ ఈ సంస్మరణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ ప్రమాదంలో మృతి చెందిన రైసికి ఇతర నేతలకు నివాళులు అర్పించారు. హమాస్ నేత ఇస్మాయిల్ హనియె కూడా ఈ కార్యక్రమంలో పాల్గన్నారు. ఆయన మాట్లాడుతూ, సంతాపం తెలియచేసేందుకు పాలస్తీనియన్ల తరపున తానిక్కడకు వచ్చానని చెప్పారు. రంజాన్ సమయంలో టెహరాన్‌లో రైసితో జరిపిన సమావేశం గురించి ఆయన గుర్తు చేసుకున్నారు. పాలస్తీనా సమస్య ముస్లిం దేశాల్లో కీలకమైనదిగా వుందని ఆయన వ్యాఖ్యానించారని చెప్పారు. తమ మాతృభూమి విముక్తి కోసం పోరాడుతున్న పాలస్తీనియన్ల పట్ల ముస్లిం ప్రపంచం తన బాధ్యతలను నిర్వర్తించాలని కోరారు.

## పోలీసుల అత్యుత్సాహం.. నేరుగా ఆసుపత్రిలోకి జీపు



**ఉత్తరాఖండ్ :** ప్రశాంతంగా ఉన్న ఓ ఆసుపత్రిలోకి పోలీసులు వాహనంతో సహా దూసుకువచ్చింది. దీంతో కొద్ది నిమిషాల పాటు ఆస్పత్రిలో గందరగోళ వాతావరణం నెలకొంది. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. సినిమా సీన్‌ను తలపించే ఈ ఘటన ఉత్తరాఖండ్‌లోని రిషికేశ్ ఆసుపత్రిలో చోటు చేసుకుంది. ఈ ఘటనపై వివరాల ప్రకారం.. ఓ వ్యక్తి ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న ఒక మహిళా వైద్యురాలిని వేధించాడు. ఆ నిందితుని చర్యను నిరసిస్తూ ఆసుపత్రి వైద్యులు, ఇతర సిబ్బంది డీన్ కార్యాలయాన్ని చుట్టుముట్టి, నిరసనలు చేపట్టారు. సమాచారం అందుకున్న పోలీసులు నిందితుడిని పట్టుకునేందుకు ఆసుపత్రికి తమ వాహనంలో చేరుకున్నారు. ఈ సమయంలో వారు సినిమా తరహాలో వాహనంతో సహా ఆసుపత్రిలోకి దూసుకువచ్చారు. జీపుకు దారి కల్పించేందుకు రోగుల స్ట్రెచర్లను తొలగించారు. నిందితుడిని అరెస్టు చేశారు. అయితే ఇంతకీ పోలీసులు.. నిందితుడిని పట్టుకునేందుకు వాహనంతో సహా లోనికి ఎందుకు వచ్చారన్నది తెలియాల్సి ఉంది. ఓ వ్యక్తి ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న ఒక మహిళా వైద్యురాలిని వేధించాడు. ఆ నిందితుని చర్యను నిరసిస్తూ ఆసుపత్రి వైద్యులు, ఇతర సిబ్బంది డీన్ కార్యాలయాన్ని చుట్టుముట్టి, నిరసనలు చేపట్టారు.


# జులై4న బ్రిటన్ ఎన్నికలు....

లండన్: పద్నాలుగేళ్ల కన్సర్వేటివ్ ప్రభుత్వం ఓటమి ఖాయమని ఒపీనియన్ పోల్స్‌తో సహా అందరూ భావిస్తున్న నేపథ్యంలో బ్రిటన్ ప్రధాని రిషి సునాక్ (44) అకస్మాత్తుగా ముందస్తు ఎన్నికలకు వెళ్తున్నట్లు ప్రకటించారు. పార్లమెంటు రద్దుకు రాజు ఆమోదం తెలిపారని, జులై4న పార్లమెంటు ఎన్నికలు జరుగుతాయని బుధవారం నంబర్ టెన్ డౌనింగ్ స్ట్రీట్ వెలుపల నిలబడి ఆయన వెల్లడించారు. షెడ్యూల్ ప్రకారమే ఎన్నికలు వర్షాకాలంలో జరుగుతాయని ఇంతవరకు చెబుతూ వచ్చిన సునాక్ ఆకస్మికంగా ఈ ముందస్తుకు వెళ్లడంలో ఆంతర్యం తెలియనిదేమీ కాదు. ముందస్తు ఎన్నికలతో ఆయన జూదమాడుతున్నారని విశ్లేషకులు పలువురు పేర్కొంటున్నారు. పాలస్తీనీయులను ఊచకోత కోస్తున్న ఇజ్రాయిల్‌కు బాహాటంగా సునాక్ ప్రభుత్వం మద్దతు పలకడం, రష్యాను దెబ్బతీయడం కోసం ఉక్రెయిన్ యుద్ధాన్ని ఎగదోస్తుండడం, అమెరికాతో కలసి సామ్రాజ్యవాద ఆధిపత్య యుద్ధాల్లో పాల్గనడం వంటి విధానాల పట్ల, అలాగే దేశీయంగా సామాన్యులపై భారాలు మోపి, సంపన్నులకు రాయితీలు ఇవ్వడం, ప్రభుత్వ రంగంలోని రైల్వేలను, ప్రజారోగ్య రంగాన్ని ప్రైవేటీకరించే యత్నాలపైన బ్రిటన్ ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. గత నాలుగేళ్లలో నల్గురు ప్రధానులు మారడం బ్రిటన్‌లో నెలకొన్న రాజకీయ అస్థిరతను తెలియజేస్తోంది. సునాక్ మాత్రం తన ప్రభుత్వం ఆర్థిక



సుస్థిరతకు మొదటి ప్రాధాన్యత ఇచ్చిందని, కోవిడ్-19 సమయంలో చీకట్లో వున్న ప్రజలను ఆదుకునేందుకు చేతనైనంత సాయం చేశామని చెప్పుకొచ్చారు. రుణ భారాన్ని అదుపు చేశామని, ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేశామని చెప్పారు. ప్రధాన ప్రతిపక్షమైన లేబర్ పార్టీ నమ్మదగినది కాదని విమర్శించారు. ఇటీవల నిర్వహించిన ఒపీనియన్ పోల్‌లో లేబర్ పార్టీ కన్నా కన్సర్వేటివ్ పార్టీ (వీరిని టోరీలని కూడా పిలుస్తారు) 20 పాయింట్లు వెనకబడి ఉన్నట్లు వెల్లడైంది. బ్యాంకర్‌గా, గతంలో బ్యాంకర్‌గా, ఆర్థిక మంత్రిగా పనిచేసిన సునాక్ పాలనపై ప్రజలు విసిగిపోయి ఉన్నారు. ఎన్నికల ప్రచారానికి పట్టుమని ఆరు వారాల వ్యవధి కూడా లేకపోవడంతో ఇప్పటి నుంచే రెండు ప్రధాన పార్టీలు ప్రచారం మొదలెట్టాయి.

# అమెరికన్ మాజీ కాంగ్రెస్ సభ్యుడిపై ఆంక్షలు విధించిన చైనా



**బీజింగ్ :** అమెరికా మాజీ కాంగ్రెస్ సభ్యుడు మైక్ గాలాగర్‌పై చైనా పలు ఆంక్షలను విధించింది. చైనాలోని ఆయన స్థిర, చరాస్తులను, ఇతర రకాల ఆస్తులను స్తంభింప చేసింది. చైనాలోకి ప్రవేశించడానికి లేదా వీసా జారి చేయాలంటూ చూసిన అభ్యర్ధనను చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ నిరాకరించింది. చైనాలోని వ్యక్తులు, సంస్థలు ఏవీ కూడా ఆయనతో ఎలాంటి లావాదేవీలు జరపరాదని, ఆయనకు సహకరించరాదని పేర్కొంది. ఈ మేరకు విదేశాంగ శాఖ ఒక ప్రకటన జారీ చేసింది. విస్కాన్సిన్ రిపబ్లికన్ సభ్యుడైన గాలాగర్ చైనా పోటీపై ఏర్పాటు చేసిన ప్రతినిధుల సభ సెలక్ట్ కమిటీ మాజీ చైర్మన్. చైనా అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకునేలా ఇటీవలి కాలంలో ఆయన మాటలు, చేతలు వున్నాయని విదేశాంగ శాఖ ప్రకటన పేర్కొంది. చైనా సార్వభౌమాధికారాన్ని, ప్రాదేశిక సమగ్రతను, ప్రయోజనాలను దెబ్బతీస్తున్నారని పేర్కొంది. పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనా విదేశీ వ్యతిరేక ఆంక్షల చట్టం ప్రాతిపదికన ఈ చర్యలు తీసుకున్నట్లు చైనా విదేశాంగ శాఖ పేర్కొంది. మంగళవారం నుండి ఈ నిర్ణయం అమల్లోకి వచ్చింది. కాంగ్రెస్ జూనియర్ సభ్యుల్లో ఒకరైన గాలాగర్ తరచుగా చైనాను లక్ష్యంగా చేసుకునే చర్చలు, కార్యక్రమాల్లో పాల్గంటూ వుంటారని, తన రాజకీయ కెరీర్‌లో ఎదుగుదల కోసమే ఇలా చేస్తుంటారని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. 2017 నుండి ఆయన అనేక చైనా సంబంధిత బిల్లులను ప్రతిపాదించారు.

# వియత్నాం కొత్త అధ్యక్షుడిగా తో లామ్




హనోయి : వియత్నాం సోషలిస్టు రిపబ్లిక్ కొత్త అధ్యక్షుడిగా వియత్నాం కమ్యూనిస్టు పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు తో లామ్ బుధవారం పదవీ స్వీకార ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వియత్నాం శతాబ్ది లక్ష్యాలని సాధించేందుకు శక్తి వంచనలేకుండా కృషి చేస్తానని, రాజ్యాంగం ద్వారా దఖలుపడిన అధికారాలను వియత్నాం ప్రజల అభ్యున్నతి కోసం వినియోగిస్తానని చెప్పారు. అంతకుముందు వియత్నాం నేషనల్ అసెంబ్లీ (పార్ల మెంటు) 67 ఏళ్ల తో లామ్‌ను కొత్త అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకుంది. మొత్తం 473 మంది డీప్యూటీలు (ప్రతినిధులు)కుగాను 472 మంది హాజరైన ఈ సమావేశంలో దేశాధ్యక్ష పదవికి లామ్ పేరును ప్రతిపాదిస్తూ పార్లమెంటు సెక్రటరీ జనరల్ బుయివాన్ కువాంగ్ తీర్మానాన్ని ప్రవేశపెట్టగా, పార్లమెంటు ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ ఏడాది మార్చిలో వో వాన్ తాంగ్ రాజీనామా చేయడంతో ఈ ఎన్నిక అనివార్యమైంది. లామ్ 2026 వరకు ఈ బాధ్యతల్లో కొనసాగుతారు.

# ప్రకృతి వైపరీత్యాల పట్ల అవగాహన ఏదీ?

ప్రపంచ వ్యాప్తంగా అనేకానేక దేశాల్లో ప్రకృతి విపత్తులు విరుచుకు పడుతున్నాయి. ప్రకృతి వైపరీత్యాలు సృష్టిస్తున్న విధ్వంసంతో ఆయా దేశాల ఆర్థిక వ్యవస్థలు చిన్నాభిన్నం అవుతున్నాయి. ఈ సందర్భంగా ప్రకృతి వైపరీత్యాల గురించి అవగాహన కలిగి ఉండడం అత్యంత అవసరం. సహజ, సాంస్కృతిక వనరులను ధ్వంసం చేసి, ప్రజలకు తీవ్ర నష్టం కలిగించే ప్రకృతి పరమైన, మానవ ప్రేరేపిత ఆకస్మిక సంఘటనలే విపత్తులు. విపత్తు అనే పదాన్ని ఇంగ్లీష్‌లో "డిజాస్టర్" అంటారు. ఇది మధ్యయుగం నాటి ఫ్రెంచి పదం. దీన్ని మూడు భాషా పదజాలల నుంచి గ్రహించారు. అవి.. 1) డస్, ఆస్టర్ అనే గ్రీకు పదాలు. 2) డెస్, ఆస్ట్రే అనే ఫ్రెంచ్ పదాలు. 3) డిస్, ఆస్ట్రో అనే లాటిన్ పదాలు గ్రీకు, లాటిన్ భాషల్లో డిజాస్టర్ అంటే 'దుష్ట నక్షత్రం' అని అర్థం. అలానే విపత్తు అనే పదాన్ని ఇంగ్లీషులో డిసాస్టర్ అంటారు. విపత్తు ఒక భయంకర పరిస్థితి. దీంతో సాధారణ జనజీవనం అస్తవ్యస్తం అవుతుంది. పర్యావరణ స్థితి విచ్ఛిన్నం అవుతుంది. భూమి కంపించడం వలన జరిగే వైపరీత్యాలు, జల వైపరీత్యాలు, వడగాలి, అగ్ని, మహమ్మారులు, అంతరిక్షం ప్రభావాల సంఘటనలు , సౌర జ్వాలలు తదితరాల ప్రభావం మానవ జీవితంపై అధికంగా ఉంది. విపత్తుల వల్ల 1) వరదలు - 30 శాతంబీ 2) తుపానులు - 21 శాతంబీ 3) కరవు- 19 శాతంబీ 4) మహమ్మారి వ్యాధులు - 15 శాతంబీ 5) భూకంపాలు, సునామీలు - 8 శాతంబీ 6) భూతాపాలు - 4 శాతం 7) హిమపాతాలు - 11 శాతంబీ 8) అగ్ని పర్వతాలు - 1 శాతంబీ 9) కీటక దాడులు - 1 శాతంబీ నష్టాలు సంభవిస్తున్నాయి. డిజాస్టర్ నాలెడ్జ్ నెట్‌వర్క్ (ఐడీకేఎన్) రిపోర్టుల ప్రకారం దేశంలోని 29 రాష్ట్రాలు ఏడు కేంద్ర పాలిత ప్రాంతాల్లో 22 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు ఏదో ఒక విపత్తుకు తరచు గురవు తున్నాయి. దేశంలోని తీర ప్రాంతాలు విశిష్టమైన ప్రకృతి వనరులు, జీవ వైవిధ్యానికి ప్రతీకలు. దేశ ఆర్థిక పరిపుష్టి లో విశేషమైన పాత్ర ఇవి పోషిస్తున్నాయి. 13 రాష్ట్రాల్లోని 84 జిల్లాలు, అండమాన్, లక్షద్వీప్ కేంద్రపాలిత రాష్ట్రాల్లో 7,500 కిలోమీటర్లలో సముద్ర తీర ప్రాంతం విస్తరించి ఉంది. వీటిల్లో గుజరాత్ (1,214 కి.మీ.) ఆంధ్రప్రదేశ్‌లో (7 కి.మీ.) రాష్ట్రాల్లో అధికంగా తీరప్రాంతం ఉంది. అడవులు, చిత్తడి నేలలు, పగడపు దిబ్బలు, ఉప్పునీటి కయ్యలు, ఇసుక నేలలు వంటి జీవ వైవిధ్యం తీరప్రాంతాల్లో ఉంటాయి. తీరంలోని యాభై కిలోమీటర్ల లోపు రమారమి ముప్పై కోట్ల మేర జనాభా నివసిస్తుంది. పర్యావరణ సమ తుల్యత లోపించడం వాతావరణంలో పెనుమార్పులు విపత్తులకు మూలకారణం పెరుగుతున్న జనాభా, నగరీకరణ, తీర నియంత్రణ, నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్న నిర్మాణాలు, పరిశ్రమలు, ఓడరేవుల విస్తరణ తీరంలోని జీవ వైవిధ్యానికి చేటు తెస్తూ సమస్యకు ఆజ్యం పోస్తున్నాయి. ప్రపంచ బ్యాంకు నివేదికల ప్రకారం.. భారత దేశంలో సంభవించే విపత్తుల వల్ల జాతీయ ఆదాయంలో ఏటా 2.25 శాతం నష్టం వాటిల్లుతోంది. 'ప్రివెన్షన్ వెబ్ స్టాటిటిక్స్' రిపోర్ట్ ప్రకారం భారత్‌లో గత మూడున్నర దశాబ్దాలుగా దాదాపు 431 రకాల విపత్తులు సంభవించాయి. వీటి ద్వారా సుమారు 1,43,000 మంది ప్రాణాలు కోల్పోయారు. 15 కోట్ల మంది ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా వీటి ప్రభావానికి గురయ్యారు. సుమారు 4,800 కోట్ల అమెరికన్ డాలర్ల ఆస్తి నష్టం జరిగింది. ఇవి ఇప్పటి వరకు భారత దేశంలో, ప్రపంచంలోనూ ఎక్కువసార్లు సంభవించిన విపత్తు 'వరదలు'గా ఆ నివేదిక పేర్కొంది. ప్రకృతి విపత్తులకు భారత్ అంతులేని మూల్యాన్ని చెల్లిస్తోందని ఐక్యరాజ్య సమితి తాజా నివేదిక కుండ బద్దలు కొట్టింది. 20 ఏళ్లలో విపత్తుల కారణంగా దేశం 7,950 కోట్ల డాలర్లు (సుమారు రూ.5.91 లక్షల కోట్లు) నష్టపోయింది. ఆర్థిక నష్టాలు, పేదరికం, విపత్తుల పేరిట 2017 ఆగస్టులో విడుదలైన నివేదికలో వివిధ, దేశాలు నష్టపోయిన మొత్తం విలువ 2.9 లక్షల కోట్ల డాలర్లుగా తేలింది. అంతకుముందు 20 ఏళ్ల వ్యవధి నష్టాల కంటే ఇది రెట్టింపు. ప్రపంచంలో విపత్తుల వల్ల నష్ట పోతున్న వారి సంఖ్య 211 మిలియన్లు. విపత్తుల వల్ల భారత్ లో ఏటా 10 బిలియన్ల డాలర్ల నష్టం నష్టం జరుగుతోంది. మన దేశంలో భూమి వరదలకు 12శాతం ( 8శాతం) గురవుతోంది. ప్రకృతి వైపరీత్యాలైన తుపానులు, వరదల్లో మృతి చెందేవారికి ప్రభుత్వం నష్ట పరిహారాన్ని ఇస్తోంది. ప్రకృతి విపత్తులు, బీమా రంగం తన పాత్రను ఎక్కువగా నిర్వర్తిస్తూ వస్తూంది. ఈ రంగం, కొన్ని నష్టాలను పూడ్చుటకు తనవంతు సహాయ సహకారాలను అందిస్తుంది. హరికేన్లు, దావాలనాలు, ఇతర విపత్తులు సంభవించి నపుడు ఈ బీమా రంగం సాయం అందిస్తున్నది. పర్యావరణ పరిరక్షణ చట్టం(1986)కు అనుబంధంగా తీరప్రాంత నియంత్రణ నిబంధనల పేరిట కోస్టల్ రెగ్యులేషన్ జోన్ (సీఆర్ జెడ్) నోటిఫికేషన్‌ను కేంద్ర ప్రభుత్వం 1991లో అమలులోకి తీసుకొచ్చింది. కొన్ని వర్గాల కార్యకలాపాలకు అడ్డుగా ఉన్న ఈ నిబంధనలను అమలు చేయడంలో ప్రభుత్వ వ్యవస్థ విఫలమయింది. విదేశీ నౌకా నియంత్రణ, పర్యావరణ పరిరక్షణ, ప్రమాదకర వ్యర్థాల నిర్వహణ, అటవీ, పర్యావరణ పరిరక్షణ వంటి అనేక చట్టాలు తీరప్రాంత పరిరక్షణతో ముడివడి ఉన్నాయి. 1991 నాటి నిబంధనల్లో తీరాన్ని మూడు విభాగాలు(సీఆర్ జెడ్-1,2,3)గా విభజించారు. ఆయా ప్రాంతాల్లో వివిధ నిర్మాణాలు చేపట్టడానికి నియంత్రణలు విధించాలి. అయితే పలు ప్రైవేటు, ప్రభుత్వ సంస్థలు చేపట్టే కార్యక్రమాలకు ఇవి అడ్డుగా ఉన్నాయన్న ఉద్దేశంతో నిబంధనల్లో సవరణలు తీసుకొచ్చారు తప్పితే, నోటిఫికేషన్ లక్ష్యాలకు అనుగుణంగా నియమాలు అమలు చేసిన దాఖలాలు తక్కువ. సీఆర్జెడ్ నిబంధనలను 1991 మధ్య కాలంలో 12సార్లు సవరించి వివిధ అభివృద్ధి కార్యక్రమాల విస్తరణకు అనుమతించారు. ఈ నోటిఫికేషన్ అమలుచేయాల్సిన బాధ్యత రాష్ట్రాలదే.

# శరీరంలో హార్మోన్ల అసమతుల్యత సంభవిస్తుందా.....

శరీరం అన్ని విధులలో హార్మోన్లు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. జీవితం, జీవనశైలిని మెరుగుపరచడంలో హార్మోన్లు చాలా సహాయపడతాయి. కానీ బిజీగా, తీవ్రమైన జీవితంలో, మానసిక లేదా భావోద్వేగ సమస్యల కారణంగా, హార్మోన్ల అసమతుల్యత ఏర్పడుతుంది.అంతే కాకుండా పరిస్థితులు, పర్యావరణం కూడా హార్మోన్లను ప్రభావితం చేస్తుంది. ఇది మానసిక మార్పుల వంటి సమస్యలకు దారితీస్తుంది. ఆధునిక శాస్త్రం శరీరంలో వివిధ విధులను నిర్వర్తించే 50 కంటే ఎక్కువ రకాల హార్మోన్లను గుర్తించింది. ఈ హార్మోన్ల స్థాయి ఎక్కువగా పెరిగినప్పుడు లేదా తగ్గినప్పుడు, హార్మోన్ల అసమతుల్యత లక్షణాలు కనిపించడం ప్రారంభిస్తాయి. ఫిట్‌నెస్ గురు, సంపూర్ణ నిపుణుడు మిక్కీ మెహతా హార్మోన్ల అసమతుల్యత దశలు, దాని లక్షణాలు, తెలెత్తే సమస్యను తగ్గించే మార్గాలను తెలియజేస్తున్నారు. కౌమారదశ, గర్భధారణ, పెరి-మెనోపాజ్ లేదా మెనోపాజ్ సమయంలో హార్మోన్ల అసమతుల్యత సర్వసాధారణం. కాలక్రమేణా ఈ అసమతుల్యత అనేక ఆరోగ్య సమస్యలకు దారి తీస్తుంది. హార్మోన్ల అసమతుల్యత లక్షణాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం. యుక్తవయస్సులో సాధారణంగా శరీరంలో హార్మోన్ల అసమతుల్యత కారణంగా ముఖం పై మొటిమలు ఏర్పడతాయి. ఈ సమస్యకు ఇది మొదటి సంకేతం. అలాగే చిరాకు, మూడ్ బ్యాడ్, ఏకాగ్రత లేకపోవడం, అలసట వంటి లక్షణాలు కనిపిస్తాయి. హార్మోన్ల అసమతుల్యతను నిర్లక్ష్యం చేయడం వల్ల మహిళల్లో పాలిసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్ డిజార్డర్, ఇతర వ్యాధులకు దారితీయవచ్చు. పెరి-మెనోపాజ్ లేదా మెనోపాజ్ సమయంలో మహిళలు వేగంగా బరువు తగ్గడం లేదా పెరగడం వంటి సమస్యను ఎదుర్కొంటారు. దీనితో పాటు నెమ్మదిగా గుండె కొట్టుకోవడం, అలసట, అధిక చెమట, చేతులు జలదరింపు, థైరాయిడ్ గ్రంధి పనిచేయకపోవడం, కొలెస్ట్రాల్ పెరుగుదల వంటి లక్షణాలు కూడా కనిపిస్తాయి. ఈ లక్షణాలతో పాటు, ఆందోళన, నిరాశ కూడా సంభవిస్తాయి. శరీరంలో హార్మోన్ల అసమతుల్యత కారణంగా ప్రతి వ్యక్తి వివిధ సమస్యలను ఎదుర్కోవలసి ఉంటుంది. ఈ అసమతుల్యత జీవక్రియ కార్యకలాపాలను ప్రభావితం చేస్తుంది. హైపోథైరాయిడిజమ్‌కు కారణమవుతుంది. అంతే కాకుండా మధుమేహం కూడా రావచ్చు.



# ఈ ఆహార పదార్థాలతో హీట్ స్ట్రోక్ నుంచి తప్పించుకోవచ్చు..

ఢిల్లీతో సహా భారతదేశంలోని చాలా ప్రాంతాల్లో ఉష్ణోగ్రత 46-47 డిగ్రీలకు చేరుకుంది. ఇలాంటి సమయంలో శరీరం చల్లగా హైడ్రేటెడ్ గా ఉండాలంటే ఆహారం పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. %జణజ% ప్రకారం ఒకరు హీట్ స్ట్రోక్‌కు గురైనప్పుడు, శరీర ఉష్ణోగ్రత వేగంగా పెరుగుతుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం ఎలక్ట్రోలైట్స్, యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉండే ఆహారాన్ని తినడం శరీర ఉష్ణోగ్రతను నియంత్రించడంలో సహాయపడుతుంది. వేసవిలో కొన్ని ఆహారపదార్థాలు తినడం ద్వారా శరీర ఉష్ణోగ్రతను అదుపులో ఉంచుకోవచ్చని వైద్యనిపుణులు చెబుతున్నారు. పెరుగు, పుచ్చకాయ వంటి అనేక ఆహార పదార్థాలు మంచి హైడ్రేషన్ స్థాయిని కలిగి ఉంటాయి. అంతే కాదు వీటిలో పోషకాలు కూడా పుష్కలంగా ఉంటాయి. పుచ్చకాయ..పిల్లల నుండి పెద్దల వరకు అందరికీ ఇష్టమైన పుచ్చకాయలో 90% కంటే ఎక్కువ నీరు ఉంటుంది. శరీరంలో నీటి స్థాయిని పెంచేందుకు దీన్ని తినవచ్చు. పుచ్చకాయలో పొటాషియం, మెగ్నీషియం వంటి పోషకాలు ఉన్నాయి. సహజంగా తీపి పుచ్చకాయ వేసవిలో మనల్ని ఎనర్జిటిక్‌గా ఉంచుతుంది. పుచ్చకాయను కోసి తినడమే కాకుండా, మీరు దాని నుండి రిఫ్రెష్ డ్రింక్ కూడా తయారు చేసుకోవచ్చు. అలాగే నిమ్మ, పుదీనా వంటి కూలింగ్ ఏజెంట్లను డ్రింక్ లో చేర్చి ఆరోగ్యంగా ఉండండి. దోసకాయ.. సాధారణంగా సలాడ్‌లో తినే దోసకాయలో 95 శాతం నీరు ఉంటుంది. హైడ్రేటింగ్ లక్షణాలతో పాటు, ఇందులో యాంటీ ఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు కూడా ఉన్నాయి. అందువల్ల, దీన్ని తినడం ద్వారా మీరు అనేక ఆరోగ్య సమస్యల ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చు. నిపుణుల అభిప్రాయం ప్రకారం ఇందులో విటమిన్ సి ఉంటుంది. ఇది మన రోగనిరోధక శక్తిని కూడా పెంచుతుంది. దోసకాయ సలాడ్ కాకుండా, మీరు దాని రైటా, శాండ్‌విచ్, డిటాక్స్ వాటర్ కూడా తాగవచ్చు. కొబ్బరి నీరు.. ఎలక్ట్రోలైట్స్ ఉత్తమ మూలం, కొబ్బరి నీరు పొటాషియం, సోడియం, మెగ్నీషియం వంటి ఖనిజాలు, పోషకాల లోపాన్ని తీరుస్తుంది. ఇది తక్కువ కేలరీలను కలిగి ఉంటుంది. ఈ వేసవిలో




తాగడం వల్ల మీరు డీహైడ్రేషన్‌ను నివారించడమే కాకుండా మీ చర్మం మెరుస్తుంది. కొబ్బరినీళ్లు తాగడమే కాకుండా అందులో విత్తనాలను నానబెట్టి స్మూతీని తినవచ్చు. పుల్లని పండ్లు.. వేసవిలో రోగ నిరోధక శక్తిని పటిష్టంగా ఉంచుకోవాలంటే విటమిన్ సి సరైన మోతాదులో తీసుకోవాలి. కివి, నిమ్మ వంటి సిట్రస్ పండ్లు వంటివి. ఇవి శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచడమే కాకుండా యాంటీఆక్సిడెంట్‌లను కలిగి ఉన్నందున వ్యాధుల వచ్చే ప్రమాదాన్ని కూడా తగ్గిస్తాయి. కివీని నేరుగా తినడమే కాకుండా, దాని రసం కూడా తాగవచ్చు. అంతే కాదు లెమన్ వాటర్ వేసవిలో బెస్ట్ డ్రింక్. పెరుగు.. ప్రోటీన్, ప్రోబయోటిక్స్, కాల్షియం, పొటాషియం వంటి ముఖ్యమైన పోషకాలకు మూలం పెరుగు. మన జీర్ణవ్యవస్థను బలంగా ఉంచడానికి ఇది పనిచేస్తుంది. వేసవిలో మీ జీర్ణక్రియ సరిగ్గా ఉంటే, మీకు వ్యాధుల ప్రమాదం తక్కువగా ఉంటుంది. లంచ్‌లో తప్పనిసరిగా ఒక గిన్నె పెరుగు తినాలని డైటీషియన్లు చెబుతున్నారు. పుదీనా.. పొట్టకు చల్లదనాన్ని ఇచ్చే పుదీనాలో అనేక పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. దీని స్వభావం చల్లగా ఉంటుంది కాబట్టి దీన్ని కడుపునకు వరం అని భావిస్తారు. పొట్టలోని వేడిని శాంతపరిచే పుదీనా మన జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది. మీరు పుదీనా పానీయం, దాని సలాడ్, పిప్పరమింట్ టీ, ఇతర వస్తువులను కూడా తయారు చేసి తినవచ్చు. పచ్చని ఆకుకూరలు.. కూరగాయలు మన ఆరోగ్యానికి దివ్యౌషధంలా పనిచేస్తాయి. వీటిలో విటమిన్ ఎ, సి, ఐరన్, కాల్షియం వంటి పోషకాలు, విటమిన్లు పుష్కలంగా ఉన్నాయి. ఇది తక్కువ కేలరీల ఆహారం, శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచడంలో ఇది సహాయపడుతుంది. బచ్చలికూర, ఇతర ఆకుకూరలు తినడం ద్వారా వేసవి కాలంలో ఆరోగ్యంగా ఉండవచ్చు.

# పాదాల్లో వాపు కనిపిస్తుందా.......!



పాదాల వాపు అనేది ఒక సాధారణ సమస్య. కానీ అది అప్పుడప్పుడు సంభవిస్తే మాత్రమే. కానీ ఇది ప్రతిరోజూ లేదా తరచుగా జరగడం అనేక రకాల సమస్యల లక్షణం కావచ్చు. సాధారణ సందర్భాల్లో రక్త ప్రసరణ సరిగ్గా జరగకపోవడం వల్ల కాళ్ళలో వాపు మొదలవుతుంది. అంతేకాకుండా ఇది తరచుగా శారీరక లేదా మానసిక సమస్యలకు సంకేతం అంటున్నారు నిపుణులు. అలాగే ఈ కాళ్ళలో వాపు మూత్రపిండాల వ్యాధి కారణంగా కూడా ఉంటుందంటున్నారు. కొంతమందిలో ఇది గుండె జబ్బులకు కూడా సంబంధించినది. అందువల్ల మీ పాదాలలో వాపు సమస్య ఉంటే, దానిని నిర్లక్ష్యం చేయకుండా వైద్యుడిని వెంటనే సంప్రదించాలంటున్నారు నిపుణులు. ఆర్థరైటిస్.. పెరుగుతున్న వయస్సుతో ప్రజలు ఆర్థరైటిస్ సమస్యను అభివృద్ధి చేస్తారు. దీని కారణంగా పాదాలలో నొప్పి, వాపు వంటి లక్షణాలు కూడా కనిపిస్తాయి. అనారోగ్య సిరలు.. అనారోగ్య సిరలు విస్తరించిన సిరలు. ఇది శరీరంలోని ఏదైనా నరాల పై ప్రభావం చూపుతుంది. కానీ ఇది పాదాలు లేదా కాలి వేళ్లను ఎక్కువగా ప్రభావితం చేస్తుంది. ఈ సిరలు కాళ్ళలో వాపు, నొప్పిని కలిగిస్తాయి. గుండె సమస్యలు.. నెమ్మదిగా గుండె కొట్టుకోవడం, పనితీరు తగ్గడం వంటి గుండె సమస్యలు గుండె జబ్బులు, కాళ్ళలో వాపునకు దారితీస్తాయి.

# స్మార్ట్ ఫోన్ పక్కన లేకపోతే నిద్ర పట్టడం లేదా...?



ప్రస్తుతం ఫోన్ అనేది ప్రతి ఒక్కరి జీవితంలో భాగమైపోయింది. బంధాలు, బంధుత్వాలు వదులుకోవడానికైనా సిద్ధపడుతున్నారు కానీ, స్మార్ట్ ఫోన్ వాడటం మాత్రం ఆపేయడం లేదు.అంతలా ఫోన్‌కు అడెక్ట్ అయిపోయారు. ఉదయం లేచిదంటే, నైట్ పడుకునే వరకు చేతిలో ఫోన్. వీరు వారు అనే తేడా లేకుండా.. చిన్న పిల్లల నుంచి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరూ ఇదే దారిలో వెళ్తున్నారు. స్మార్ట్ ఫోన్‌ను అతిగా యూస్ చేయకూడదు, ఆరోగ్యానికి అది మంచిది కాదు అని ఎంత మంది ఎన్ని చెప్పినా వాటిని ఎవరూ పట్టించుకోవడం లేదు. ముఖ్యంగా రాత్రి పడుకునే సమయంలో కూడా దానిని తలకు దగ్గరగా లేదా, పక్కనే పెట్టుకొని పడుకుంటున్నారు. అయితే ఇది ఆరోగ్యానికి చాలా హానికరం అంటున్నారు నిపుణులు. స్మార్ట్ ఫోన్ పక్కలోనే పెట్టుకొని పడుకోవడం వలన అనేక అనారోగ్య సమస్యలు చుట్టుముట్టే అవకాశం ఉన్నదంటున్నారు. కాగా, ఆ సమస్యలు ఏంటో ఇప్పుడు చూద్దాం. స్మార్ట్ ఫఓన్ నుంచి వచ్చే నీలి కాంతి అనేది మెలటోనిన్ అనే హార్మోన ఉత్పత్తిని తగ్గిస్తుంది. దీని వలన నిద్రలేమి సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. అంతే కాకుండా మొబైల్ రేడియో ఫ్రీక్వెన్సీ రేడియేషన్‌ను విడుదల చేస్తుంది. ఇది క్యాన్సర్ కారకమని, దీని వలన చాలా ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉంటుంది. అందువలన నైట్ టైమ్‌లో మొబైల్ ఫోన్‌కు చాలా దూరంగా ఉండాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ హెచ్చరిస్తుంది.

# వేసవిలో డయాబెటిక్ పేషెంట్లలో షుగర్ లెవెల్ ఎందుకు పెరుగుతుంది?



వేసవి కాలం మధుమేహ రోగులకు హాని కలిగిస్తుంది. పెరుగుతున్న ఉష్ణోగ్రతతో షుగర్ స్థాయిలు పెరిగే ప్రమాదం కూడా ఉంది. చక్కెర స్థాయి పెరగడం వల్ల కిడ్నీ, కాలేయం, గుండెకు సంబంధించిన అనేక సమస్యలు వస్తాయి. ఇలాంటి పరిస్థితుల్లో వేసవిలో మధుమేహ వ్యాధిగ్రస్తులు చాలా జాగ్రత్తగా ఉండాలి. ఎందుకంటే సాధారణ వ్యక్తుల కంటే డయాబెటిక్ పేషెంట్లు వేడికి ఎక్కువగా గురవుతారు. అలాంటి పరిస్థితిలో మధుమేహ వ్యాధిగ్రస్తులు తమ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవడం చాలా ముఖ్యం. దీని గురించి నిపుణుల ఏం చెబుతున్నారో ఇప్పుడు తెలుసుకుందాం. వైద్యుల ప్రకారం శరీరంలో నీరు లేకపోవడం వల్ల వేసవిలో షుగర్ స్థాయి పెరగడం ప్రారంభమవుతుంది. అధిక ఉష్ణోగ్రత కారణంగా శరీరం ఎక్కువగా చెమట పడుతుంది. ఇది నీటి నష్టానికి దారి తీస్తుంది. అంతే కాదు సరైన ఆహారపు అలవాట్లు, వ్యాయామం లేకపోవడం వల్ల కూడా చక్కెర స్థాయి ప్రభావితమవుతుంది. అటువంటి పరిస్థితిలో ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించాల్సిన అవసరం ఉంది. ఇందుకోసం కొన్ని ముఖ్యమైన అలవాట్లను పాటించాలి. వేసవిలో మధుమేహ వ్యాధిగ్రస్తులు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలుసుకుందాం.

# వేసవిలో ఏ సమయంలో ఆహారం తినాలి...?



మనం ఆరోగ్యంగా ఉండాలంటే సరైన సమయంలో ఆహారం తీసుకోవడం చాలా ముఖ్యం. మనం ఏ సమయంలో ఎలాంటి ఆహారం తీసుకున్నా దాని ప్రభావం మన ఆరోగ్యం పై ఎక్కువగా కనిపిస్తుంది.ముఖ్యంగా సమ్మర్ సీజన్‌లో ఆహారం విషయంలో ఎక్కువ జాగ్రత్తలు తీసుకోవాలి. ఈ సీజన్‌లో డీహైడ్రేషన్, జీర్ణక్రియకు సంబంధించిన సమస్యలు ఉండవచ్చు. అందుకే ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవడం చాలా ముఖ్యం. వేసవిలో ప్రజలు తమ భోజన సమయాల విషయంలో చాలా అజాగ్రత్తగా ఉంటారని వైద్యనిపుణులు చెబుతున్నారు. చాలా మంది ఏ సమయంలోనైనా ఆకలిగా అనిపించినప్పుడు ఆహారం తీసుకుంటారు. అలాంటప్పుడు ఉష్ణోగ్రత పెరిగేకొద్దీ, వారు అనేక రకాల జీర్ణ సమస్యలను ఎదుర్కోవడం ప్రారంభిస్తారు.

ఏ సమయంలో తినాలి.. వేసవిలో మీరు అల్పాహారం, భోజనం, రాత్రి భోజనాల సమయాన్ని నిర్ణయించుకోవాలని వైద్యనిపుణులు చెబుతున్నారు. అన్నింటిలో మొదటిది, మీరు ఉదయం నిద్రలేచిన 2 గంటలలోపు అల్పాహారం తీసుకోవాలి. దీని అర్థం మీరు 10-11 గంటల వరకు అల్పాహారం తీసుకోవాలని కూడా కాదు. మీరు మీ అల్పాహారాన్ని 8 గంటలకు ముగించడానికి ప్రయత్నించాలి. తేడా ఏమిటి.. నిపుణుల అభిప్రాయం ప్రకారం అల్పాహారం, భోజనం తర్వాత 5 గంటల విరామం అవసరం. కాబట్టి మీరు మధ్యానం 1 గంటలోపు భోజనం చేయాలి. మధ్యాహ్నా భోజనం ఆలస్యం చేయడం వల్ల శరీరంలో గ్లూకోజ్ లోపం ఏర్పడుతుంది.




# నేను సింగిల్

'క్రాక్,' వాల్తేర్ వీరయ్య', 'వీరసింహారెడ్డి' వంటి హ్యాట్రిక్ హిట్‌లతో టాలీవుడ్‌లో అలరిస్తున్న అందాల నటి శృతి హాసన్ బోల్డ్ స్టేట్‌మెంట్స్‌కు పేరుగాంచింది. సోషల్ మీడియాలో ఆమె ఇటీవలి ప్రశ్నోత్తరాలలో, 'పూర్తిగా ఒంటరిగా, కలిసిపోవడానికి ఇష్టపడను, నా జీవితాన్ని మాత్రమే పని చేస్తూ ఆనందిస్తున్నాను' అని ఎవరైనా ఆమెను అడిగినప్పుడు, మీరు ఒంటరిగా ఉన్నారా లేదా నిబద్ధతతో ఉన్నారా అని చెప్పింది. మొదట్లో ఇలాంటి ప్రశ్నలకు సమాధానం చెప్పడం తనకు ఇష్టం లేదని చెప్పినా గుప్తమైన సమాధానం మాత్రం వైరల్‌గా మారింది. శృతి హాసన్ గానం మరియు నటన రెండూ చేస్తూ పీక్‌లో ఉంది. ఆమె ఇప్పటికీ సంగీతంపై తన ప్రేమను చెక్కుచెదరకుండా ఉంచినప్పటికీ, ఆమె మళ్లీ సినిమాలకు తిరిగి వచ్చింది మరియు తెరపై పనిని ఆస్వాదిస్తోంది. శృతి హాసన్ తన ఉద్యోగ జీవితంతో పాటు ప్రేమ జీవితానికి కూడా పేరుగాంచింది. శృతి హాసన్ తరచుగా తన ప్రియుడు శాంతను హజారికాతో కనిపించింది మరియు వారు దాదాపు నాలుగు సంవత్సరాలు డేటింగ్ చేశారు. ఇటీవలే వారిద్దరూ విడిపోయారని పుకార్లు వచ్చాయి. తాజాగా సోషల్ మీడియాలో వచ్చిన ప్రశ్నోత్తరాల్లో శృతి హాసన్ కూడా ఇదే విషయాన్ని ధృవీకరించింది. ఆమె చివరిసారిగా యువ దర్శకుడు లోకేష్ కనగరాజ్‌తో కలిసి ఒక మ్యూజిక్ వీడియోలో కనిపించింది మరియు వారి వీడియో "ఇనిమెల్", కమల్ కుమార్తె శ్రుతి హాసన్ స్వరపరిచింది మరియు రూపొందించబడింది. ఈ ప్రాజెక్ట్‌కి చమత్కారాన్ని జోడించేది ఏమిటంటే, లోకేశ్ దర్శకుడిగా లేదా సాంకేతిక సామర్థ్యంలో కాకుండా వీడియోలో శ్రుతితో స్క్రీన్‌ను పంచుకునే నటుడిగా. ఈ పాట ఒక యువ జంట యొక్క శృంగార సంబంధాన్ని వారి మొదటి తేదీ నుండి ప్రారంభిస్తుంది మరియు వారి ప్రయాణంలో తక్కువ మెరుస్తున్న క్షణాలతో సహా సమయం గడిచేకొద్దీ వారి బంధం యొక్క పరిణామాన్ని కూడా వివరిస్తుంది. ఇదిలా ఉంటే, కమల్ హాసన్ కుమార్తె విజయాల పరంపరను కొనసాగించడానికి టాలీవుడ్‌లో కొన్ని ప్లం ఆఫర్‌ల కోసం ఎదురుచూస్తోంది.

## కామంతో కాటు వేసే 'యక్షిణి'
# ఇంట్రెస్టింగ్‌గా ట్రైలర్





బాహుబలితో ఆల్‌టైం బ్లాక్ బస్టర్ అందుకున్న ఆర్కా మీడియా వర్క్స్ ఇటీవలే కొత్త వెబ్ సిరీస్‌ను ప్రకటించిందని తెలిసిందే. యక్షిణి అంటూ వెబ్ సిరీస్ రానుండగా.. ఫాంటసీ, కామెడీ, రొమాన్స్ అంశాలతో వస్తున్న ఈ వెబ్ సీరిస్‌కు తేజ మార్ని దర్శకత్వం వహిస్తున్నాడు. ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ అయిన డిస్నీ ప్లస్ హాట్ స్టార్‌లో జూన్ 14 నుంచి ఈ సిరీస్ స్ట్రీమింగ్ కానుంది. ఇప్పటికే ఈ మూవీ నుంచి వేదిక, మంచులక్ష్మి పోస్టర్లు విడుదల చేయగా.. ఆకట్టుకున్నాయి. ఇప్పుడు తాజాగా మూవీ నుంచి మేకర్స్ ట్రైలర్ విడుదల చేశారు. యక్షిణి అనే కామపిశాచి కథల గురించి మనం వినే ఉంటాం.. రాత్రి ఒంటరిగా వెళ్లే మగాళ్లని తన అందచందాలతో లోబరచుకొని తన కోరిక తీరిన అనంతరం చంపేస్తుంది. అయితే ఇదే కాన్సెప్ట్‌తో ఇప్పటివరకు పుస్తకాలు రాగా.. తాజాగా వెబ్ సిరీస్ తెరకెక్కుతుంది. ఇక ఈ మూవీ ట్రైలర్ గమనిస్తే.. మాయ(వేదిక) అనే దేవకన్య మానవుడుతో శారీరక సంబంధం పెట్టుకున్న కారణంగా.. శాపానికి గురి అవుతుంది. ఇక ఈ శాప విమోచనం జరిగి మాయ దేవలోకం వెళ్లాలంటే 100 మంది మగవాళ్ళను తన అందచందాలతో లోబరచుకొని శృంగారంలో ఉన్నప్పుడే చంపాలి. ఈ క్రమంలోనే మాయ ఏం చేసింది అనేది తెలియాలంటే సిరీస్ వచ్చేవరకు ఆగాల్సిందే. ఇక ఈ సిరీస్ జూన్ 14 నుంచి తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో స్ట్రీమింగ్ కానుంది. వేదిక, మంచులక్ష్మి, రాహుల్ విజయ్, అజయ్ ప్రధాన పాత్రలు పోషిస్తున్న ఈ సిరీస్‌ని భారీ నిర్మాణ విలువలతో ఆర్కా మీడియా వర్క్స్ పతాకంపై శోభు యార్లగడ్డ, ప్రసాద్ దేవినేని నిర్మించారు.




## చాందిని చౌదరి 'యేవమ్' టీజర్ రిలీజ్


యువ నటులు చాందిని చౌదరి, వశిష్ట సింహా, జైభారత్, ఆషురెడ్డి ప్రధాన పాత్రలో వస్తున్న తాజా చిత్రం 'యేవమ్'. నటుడు నవదీప్ తన సొంత నిర్మాణ సంస్థ సి-స్పేస్ ప్రొడక్షన్స్ పతాకంపై ఈ సినిమాను నిర్మిస్తుండగా.. ప్రకాష్ దంతులూరి దర్శకత్వం వహిస్తున్నాడు. నవదీప్, పవన్ గోపరాజు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి చాందిని చౌదరి, ఆషురెడ్డిలతో పాటు భరత్‌రాజ్, కన్నడ రాయల్ స్టార్ యుగంధర్ ఫస్ట్ లుక్‌లను విడుదల చేయగా ఆకట్టుకున్నాయి. ఇప్పుడు తాజాగా మూవీ నుంచి మేకర్స్ టీజర్ విడుదల చేశారు. తెలంగాణ బుర్రకథ స్టైల్‌లో ఈ టీజర్‌ను కట్ చేశారు మేకర్స్. టీజర్ చూస్తుంటే వికారాబాద్ లో వరుసగా జరుగుతున్న హత్యలు, అక్కడ పోలీస్ గా జాయిన్ అయిన చాందిని ఏం చేసింది అనే ఆసక్తికర థ్రిల్లింగ్ అంశంతో ఉండబోతున్నట్టు తెలుస్తుంది. ఇంట్రెస్టింగ్‌గా సాగిన ఈ టీజర్ ప్రస్తుతం ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. చాందిని చౌదరి, వశిష్ట సింహా, జైభారత్, ఆషురెడ్డి, గోపరాజు రమణ, దేవిప్రసాద్, కల్పిత తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం కీర్తన శేషు, సినిమాటోగ్రాఫర్ ఎస్‌వీ విశ్వేశ్వర్, నీలేష్ మందలపు అందిస్తున్నారు. సుజనా అడుసుమిల్లి ఎడిటర్‌గా, రాజు పెన్మెత్స ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.

## '96' మూవీ దర్శకుడితో కార్తీ, అరవింద స్వామి మల్టీస్టారర్.. ఫస్ట్ లుక్ రిలీజ్



కోలీవుడ్ స్టార్ నటులు కార్తీ, అరవింద స్వామి ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం మేయలగన్. (తెలుగులో నిజం అందమైన అని అర్థం). ఈ సినిమాకు '96' వంటి బ్లాక్ బస్టర్ సినిమాను అందించిన ప్రేమ్ కుమార్.సీ దర్శకత్వం వహిస్తున్నాడు. ప్రస్తుతం షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం నుంచి మేకర్స్ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఇక ఈ పోస్టర్‌లో అరవింద స్వామి సైకిల్ నడుపుతుండగా.. కార్తీ సంతోషంతో మునిగి తేలుతున్నట్లు ఉన్నాడు. ఇక ఈ పోస్టర్ గమనిస్తే.. ఫ్రెండ్‌షిప్ నేపథ్యంలో ఈ సినిమా రాబోతున్నట్లు తెలుస్తుంది. ఈ చిత్రాన్ని 2డీ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై సూర్య- జ్యోతిక నిర్మిస్తుండగా.. రాజ్ కిరణ్, శ్రీదేవి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. 96 సినిమా సంగీత దర్శకుడు గోవింద్ వసంత ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నాడు.

# కొత్త సిమ్ తీసుకోవాలంటే ఈ నిబంధనలు తప్పనిసరి....!



నకిలీ సిమ్ కార్డులు, సైబర్ మోసాలు ఇటీవల భారీగా పెరిగిపోతున్నాయి. ఇతరుల ఐడీ ప్రూఫ్‌లతో సిమ్ కార్డులు తీసుకుంటే నేరాలకు పాల్పడుతున్న కేసులు భారీగా పెరుగుతున్నాయి. ఇలాంటి వాటికి చెక్ పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమైంది. ఇందులో భాగంగానే టెలికాం రంగంలోకి కొత్త నిబంధనలను అమల్లోకి తీసుకురానున్నాయి. ఇకపై కొత్త సిమ్ కార్డు తీసుకోవాలంటే కచ్చితంగా కొన్ని నియమ నిబంధనలు పాటించాల్సిందేనని చెబుతున్నారు. ఇందులో భాగంగానే టెలికమ్యూనికేషన్స్ చట్టం 2023లో తీసుకొచ్చిన నిబంధనలను డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్ త్వరలో అమలు చేసేందుకు సన్నాహాలు చేస్తోంది. ఈ విషయంపై డాట్‌కు టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా గతంలో సిఫార్సు చేసింది. ఈ మార్పులు లోక్‌సభ ఎన్నికల తర్వాత అమల్లోకి తీసుకురావాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. నకిలీ సిమ్‌కార్డులు, సైబర్ మోసాలు తగ్గించేందుకు గాను ఈ కొత్త నిబంధనలు ఉపయోగపడనున్నాయి. ఈ నిబంధనల ప్రకారం ఇకపై కొత్తగా ఎవరైనా సిమ్ తీసుకోవాలనుకుంటే.. తప్పనిసరిగా బయోమెట్రిక్ గుర్తింపు ఉండాల్సి ఉంటుంది. యూజర్ల నుంచి సమాచారాన్ని సేకరించే క్రమంలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా టెలికాం కంపెనీలకు స్పష్టమైన మార్గదర్శకాలు డాట్ జారీ చేయనుంది. వీటితో పాటు స్పెక్ట్రమ్ కేటాయింపులు, శాటిలైట్ కమ్యూనికేషన్‌కు సంబంధించిన నిబంధనలు తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు. దీని ప్రకారం దేశంలో శాటిలైట్ ఇంటర్నెట్ సేవలను ప్రారంభించాలంటే.. సదరు కంపెనీలు ప్రభుత్వం నుంచి స్పెక్ట్రమ్ కొనుగోలు చేయాల్సి ఉంటుంది. ఇక ఈ కొత్త నిబంధనలను సెప్టెంబర్ 15 నాటికి అమల్లోకి తీసుకురావాలని డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్ లక్ష్యంగా పెట్టుకుంది. టెలికాం రంగంలో నియమ, నిబంధనలకు సంబంధించి చాలా ఏళ్లుగా కొనసాగుతున్న ఇండియన్ టెలిగ్రాఫ్ చట్టం, ఇండియన్ వైర్‌లెస్ టెలిగ్రాఫ్ చట్టం, టెలిగ్రాఫ్ వైర్స్ చట్టం స్థానంలో కేంద్ర ప్రభుత్వం కొత్త చట్టం తీసుకొచ్చింది. భారత పార్లమెంటు 2023 డిసెంబరు 20న టెలికమ్యూనికేషన్స్ బిల్లు 2023ని ఆమోదించిన విషయం తెలిసిందే.

# హోమ్‌లోన్ ద్వారా బోలెడంత పన్ను ఆదా....




భారతదేశంలో చాలా మంది వ్యక్తులకు ఇల్లు కొనడం ఒక కల. నెలవారీ చెల్లింపులు చేయాల్సిన అవసరం ఉన్నప్పటికీ గృహ రుణాలు గణనీయమైన పన్ను ప్రయోజనాలను అందిస్తాయి. 1961 ఆదాయపు పన్ను చట్టం కింద అనుమతించిన తగ్గింపులను ఉపయోగించడం ద్వారా సొంతింటి కలను నెరవేర్చుకునేటప్పుడు మీరు మీ హోమ్ లోన్‌పై చెల్లించాల్సిన పన్ను మొత్తాన్ని తగ్గించవచ్చు. ఈ నేపథ్యంలో గృహ రుణాలపై వచ్చే పన్ను మినహాంపుల గురించి కీలక విషయాలను తెలుసుకుందాం. మీ హోమ్ లోన్‌పై చెల్లించే వడ్డీ ద్వారా మీ పన్ను పరిధిలోకి వచ్చే ఆదాయాన్ని తగ్గించుకునే అవకాశం మీకు ఉంది. ఈ ప్రయోజనం చట్టంలోని సెక్షన్ 24(బి) కిందకు వస్తుంది. అయితే ఈ మినహాయింపుపై గరిష్ఠ పరిమితి ఉంది. రుణం ప్రారంభించిన ఐదు సంవత్సరాలలోపు పూర్తి చేసిన స్వీయ-ఆక్రమిత ఆస్తికి రూ. 2 లక్షలు మాత్రమే పన్ను మినహాయింపును పొందవచ్చు. లెట్ అవుట్ ప్రాపర్టీలకు వడ్డీపై పన్ను మినహాయింపును క్లెయిమ్ చేయడానికి గరిష్ఠ పరిమితి లేదు. అంటే మీరు మీ హోమ్ లోన్‌పై చెల్లించిన మొత్తం వడ్డీని తీసివేయవచ్చు. నిర్మాణం నిర్దేశిత ఐదేళ్ల కాలానికి మించి ఉంటే, మీరు ఆర్థిక సంవత్సరానికి రూ. 30,000 వరకు గృహ రుణ వడ్డీపై మాత్రమే తగ్గింపులను క్లెయిమ్ చేయవచ్చు.


నిర్మాణంలో ఉన్న ప్రాపర్టీని కొనుగోలు చేసి ఇంకా మారకపోయినప్పటికీ ఈఎంఐలు చెల్లిస్తుంటే మీరు నిర్మాణం పూర్తయిన తర్వాత మాత్రమే హోమ్ లోన్‌పై వడ్డీని తగ్గింపుగా క్లెయిమ్ చేయడం ప్రారంభించవచ్చు. మరోవైపు మీరు పూర్తిగా నిర్మించిన ఆస్తిని కొనుగోలు చేసినట్లయితే మీరు వెంటనే ఈ మినహాయింపును క్లెయిమ్ చేయవచ్చు. మీ ఇంటి నిర్మాణ దశలో చెల్లించే వడ్డీని నిర్మాణ పూర్వ వడ్డీగా సూచించే వడ్డీని తీసివేయడానికి మీకు అర్హత ఉంటుంది. ఆస్తిని సంపాదించిన సంవత్సరం లేదా నిర్మాణం పూర్తయిన సంవత్సరం నుంచి ఈ మినహాయింపు ఐదు సమాన వాయిదాల్లో నిర్మాణం తర్వాత (సెక్షన్ 24(బి) కింద) మీ ఈఎంఐ వడ్డీ భాగానికి వర్తించే ప్రామాణిక మినహాయింపు నుంచి ఈ మినహాయింపును వేరు చేయడం చాలా అవసరం. సెక్షన్ 80సీ రిజిస్ట్రేషన్, స్టాంప్ డ్యూటీ ఛార్జీలతో పాటు మీ హోమ్ లోన్‌పై తిరిగి చెల్లించిన అసలు మొత్తానికి మినహాయింపును క్లెయిమ్ చేయడానికి మిమ్మల్ని అనుమతిస్తుంది.

# ముడి సరకులకు అధిక పన్ను.. సమస్య పరిష్కారంపై ప్రభుత్వ దృష్టి




న్యూఢిల్లీ : కాగితం, ఫర్నిచర్, సోలార్ గ్లాస్, వాషింగ్ మెషీన్, వాయు శుద్ధి యంత్రాల లాంటి కొన్ని ఉత్పత్తుల విషయంలో ఎదురవుతున్న ఇన్వర్టెడ్ సుంకం (అంత్య ఉత్పత్తిపై కంటే ముడి సరకుపై ఎక్కువ పన్ను రేట్లు ఉండటం) సమస్యను పరిష్కరించడంపై ప్రభుత్వం దృష్టి సారిస్తున్నట్లు తెలుస్తోంది.దేశీయంగా వీటి తయారీని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఉంది. ఇన్వర్టెడ్ సుంకం సమస్య ఉన్న ఉత్పత్తుల జాబితాను ఇప్పటికే ఆర్థిక శాఖకు వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ సమర్పించింది. పరిశ్రమ సంఘాలు, ఎగుమతి ప్రోత్సాహక మండలితో విస్తృత సంప్రదింపుల అనంతరం ఈ జాబితాను సిద్ధం చేసినట్లు ఒక అధికారి తెలిపారు. ఇన్వర్టెడ్ సుంకం విధానంలో అంత్య ఉత్పత్తిపై (ఫినిష్డ్ ప్రోడక్ట్) విధించే పన్ను కంటే.. వాటి తయారీలో ఉపయోగించే ముడి సరకుపైనే ఎక్కువ పన్ను రేట్లు ఉంటాయి. దీని వల్ల తయారీదార్లకు రుణ వ్యయాలు, పన్నుల భారం ఎక్కువ అవుతుండటంతో దేశీయ పరిశ్రమపై ప్రతికూల ప్రభావం పడుతోంది. ముడి సరకులపై అధిక పన్నుల కారణంగా ఉత్పత్తుల తయారీ ఖర్చు కూడా పెరుగుతుంది.


# క్రెడిట్‌కార్డు నుంచి డబ్బులు తీస్తున్నారా!




బ్యాంకింగ్ లింకేజీ తర్వాత వినియోగదారులకు క్రెడిట్ కార్డులను ఎక్కువగా జారీ చేసింది. దీంతో పట్టణం నుంచి పల్లె టూరి వరకు క్రెడిట్ కార్డుల వాడకం పెరిగింది. ఈ క్రెడిట్ కార్డుల్లో కూడా డిఫరెంట్ టైప్స్ అందజేశాయి బ్యాంకులు. షాపింగ్ కు ఒక రకమైనవి.. ట్రావెలంగ్ కు ఒక రకమైనవి అందజేశాయి. కస్టమర్ యూసేజ్ ను బట్టి వాటి క్యాష్ లిమిట్ ను పెంచుకుంటూ పోతున్నాయి. అయితే, భారత్ లో ఎక్కువ మంది క్రెడిట్ కార్డులను వాడడం ప్రారంభించారు. పట్టణాల నుంచి పల్లెల వరకు కార్డుల సంఖ్య ఎక్కువైంది. దీనికి తోడు క్రెడిట్ రూపే కార్డులు రావడంతో చిన్న చిన్న కిరాణా షాపుల్లో కూడా ఈ కార్డులతో బిల్లు కట్టి నెల తర్వాత కార్డులో కట్టుకుంటున్నారు. డ్యూ టైములో కడితే ఎటువంటి అదనపు చెల్లింపులు లేకపోవడంతో ఎక్కువ మంది క్రెడిట్ కార్డులను వాడుతున్నారు. కిసాన్ క్రెడిట్ కార్డుగా పిలుచుకునే ఈ కార్డులతో రైతులు వ్యవసాయ ఆధారిత ఉత్పత్తులైన విత్తనాలు, ఎరువులను కొనుగోలు చేయవచ్చు. దీంతో భారీ ప్రయోజనాలు కల్పించారు. అయితే క్రెడిట్ కార్డులు చేతిలో ఉన్నాయనే ధీమా ప్రతి ఒక్కరికి ఉంది. కానీ ఇవి కేవలం వాడకం కోసం మాత్రమే వీటి నుంచి డబ్బు తీస్తే మాత్రం కన్వీనెన్స్ ఫీజు అని బ్యాంకులు అదనపు భారం మోపుతాయి. ఏదైనా మెడికల్, ఇంకేమైనా ఎమర్జన్సీ టైములో ఏటీఎం నుంచి డబ్బులు తీసుకోవచ్చు. లేదంటే కార్డు నుంచి బ్యాంకుకు డబ్బులను ట్రాన్స్ ఫర్ చేయవచ్చు కానీ కన్వీనెన్స్ ఫీజు రూపంలో 3 శాతం వరకు అదనపు భారం పడుతుంది. దీని నుంచి తప్పించుకునేందుకు ఒక చిట్కా ఉంది. హౌజింగ్.కామ్ అనేయాప్ ద్వారా క్రెడిట్ కార్డుల నుంచి బ్యాంకుకు డబ్బులను ట్రాన్స్ ఫర్ చేసుకోవచ్చు. ఇందులోకి వెళ్లి ఎడ్యుకేషన్ ఫీజ్ ను క్లిక్ చేసి మన బ్యాంక్ అకౌంట్ వివరాలను నమోదు చేసి HS50 అని టైప్ చేసి ట్రాన్స్ ఫర్ చేస్తే కన్వీనెన్స్ ఫీజుపై 50 శాతం సబ్సిడీ వస్తుంది. మిగిలిన 50 శాతం వాలెట్ లో యాడ్ అవుతుంది. ఈ డబ్బును మరోసారి వాడుకోవచ్చు. ఏదైనా ఎమర్జెన్సీ ఉన్నప్పుడు మాత్రమే దీన్ని వాడి డబ్బు తీసుకోవచ్చు. డ్యూ టైములో కడితే ఎటువంటి అదనపు చెల్లింపులు లేకపోవడంతో ఎక్కువ మంది క్రెడిట్ కార్డులను వాడుతున్నారు. రైతులకు కూడా క్రెడిట్ కార్డులు ఇస్తున్నారు.

# కేంద్రానికి ఆర్‌బిఐ బంఫర్ డివిడెండ్...

న్యూఢిల్లీ : రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) కేంద్ర భక్తిని చాటుకుంది. ఆర్థిక సంవత్సరం 2022-23కు గాను ఏకంగా రూ. 2.1 లక్షల కోట్ల రికార్డ్ డివిడెండ్‌ను ప్రకటించింది. ఈ మేరకు గవర్నర్ శక్తికాంత దాస్ నేతృత్వంలోని ఆర్‌బిఐ కేంద్ర బోర్డు డైరెక్టర్ల సమావేశమై డివిడెండ్ నిధులను ప్రభుత్వానికి బదిలీ చేసే విషయమై ఆమోదం తెలిపారు. ఇంతక్రితం 202223 ఆర్థిక సంవత్సరంలో రూ. 87,420 కోట్ల డివిడెండ్‌ను అందించింది. దీంతో పోల్చితే రెండు రెట్ల (140 శాతం) పైగా పెంచడం విశేషం. ఆర్థిక సంవత్సరం 2024-25 తాత్కాలిక బడ్జెట్‌లో ఆర్‌బిఐ, ప్రభుత్వ రంగ బ్యాంకుల డివిడెండ్ల రూపంలో రూ. 1.02 లక్షల కోట్లు సమకూరుతాయని కేంద్రం అంచనా వేసింది. మరోవైపు ఈ ఏడాది రూ. 75,000-1,20,000 కోట్ల మేర ఆర్‌బిఐ డివిడెండ్ ప్రకటించవచ్చని ఆర్థిక నిపుణులు అంచనా వేశారు. ప్రభుత్వం సహా ఆర్థిక నిపుణుల అంచనాలు మించి ఆర్‌బిఐ రికార్డ్ స్థాయిలో డివిడెండ్ ప్రకటన ఆశ్చర్యానికి గురి చేస్తోంది. ఆర్‌బిఐ చెల్లించనున్న డివిడెంట్‌తో




కొత్తగా అధికారం చేపట్టే ప్రభుత్వానికి అత్యధిక ఆదాయం సమకూరనుంది. పెట్టుబడులపై వచ్చే మిగులు ఆదాయం, కరెన్సీ ముద్రణ కోసం తీసుకునే ఛార్జ్, తమ వద్ద డాలర్ల విలువలో హెచ్చుతగ్గులపై వచ్చే ఆదాయం, బ్యాంక్‌లకు ఇచ్చే రుణాలపై వచ్చే వడ్డీ తదితర ఆదాయాల నుంచి ఆర్‌బిఐ ప్రతీ ఏడాది డివిడెండ్ రూపంలో ప్రభుత్వానికి చెల్లిస్తుంది. ఆర్‌బిఐ ఇచ్చిన డివిడెండ్ వల్ల కేంద్రం తన ద్రవ్య లోటును పూడ్చుకోవడానికి ఉపయోగపడనుంది.

# లాభాల్లో కొనసాగుతోన్న స్టాక్ మార్కెట్లు...



స్టాక్ మార్కెట్లు గురువారం లాభాల్లో కొనసాగుతోన్నాయి. ఉదయం 10 గంటల 9 నిమిషాలకు బీఎస్ఈ సెన్సెక్స్ 246 పాయింట్లు పెరిగి 74467 ట్రేడవుతోంది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 67 పాయింట్లు వృద్ధి చెంది 22665 కొనసాగుతోంది.బీఎస్ఈ 30 ఇండెక్స్ లో యాక్సిస్ బ్యాంక్, ఎల్అండ్ టీ, భారతీ ఎయిర్ టెల్, ఐసీఐసీఐ బ్యాంక్, విప్రో, ఎస్బీఐఎన్, ఇన్ఫోసిస్, ఇండస్ ఇండ్ బ్యాంక్, రిలయన్స్, టైటాన్, టీసీఎస్, బజాజ్ ఫిన్ సర్వ్, బజాజ్ ఫైనాన్స్, ఏసియన్ పెయింట్స్, టాటా మోటార్స్, అల్ట్రాటెక్ సిమెంట్, కోటక్ మహీంద్రా బ్యాంక్ లాభాల్లో ట్రేడవుతోన్నాయి. ఎంఅండ్ఎం, హెచ్ డీఎఫ్సీ బ్యాంక్, ఐటీసీ, టెక్ మహీంద్రా, టాటా స్టీల్, హిందుస్థాన్ యూనిలీవర్, నెస్లే ఇండియా, ఎన్టీపీసీ, జేఎస్డబ్ల్యూ స్టీల్, పవర్ గ్రిడ్, సన్ ఫార్మా నష్టాల్లో ట్రేడవుతోన్నాయి.

యూస్ లోని లెక్సింగ్‌టన్‌లో ఉన్న తయారీ కేంద్రం కోసం యూఎస్ ఎఫ్డీఏ ఎస్టాబ్లిష్‌మెంట్ ఇన్‌స్పెక్షన్ రిపోర్ట్‌ని జారీ చేసిందని పిరమల్ ఫార్మా తెలియజేసింది. గో డిజిట్ జనరల్ ఇన్సూరెన్స్ మే 23న స్టాక్ ఎక్స్ఛేంజీలలో రూ. 286 వద్ద లిస్టింగ్ అయిన తర్వాత నిశ్శబ్దంగా ప్రవేశించింది.

# మూడింతలయిన పేటియం నష్టాలు....




**న్యూఢిల్లీ :** ప్రముఖ డిజిటల్ చెల్లింపుల వేదిక సంస్థ పేటియం మాతృసంస్థ వన్ 97 కమ్యూనికేషన్స్ నష్టాలు భారీగా పెరిగాయి. గడిచిన ఆర్థిక సంవత్సరం 2023-24 మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికం(క్యూ4)లో రూ. 550 కోట్ల నష్టాలు చవి చూసింది. ఇంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో రూ. 169 కోట్ల నష్టాలతో పోల్చితే 3.2 రెట్ల నష్టాలు పెరిగాయి. గడిచిన క్యూ4లో సంస్థ రెవెన్యూ 3 శాతం తగ్గి రూ. 2,267 కోట్లకు పరిమితమయ్యింది. నిబంధనలు ఉల్లంఘించిన పేటియం పేమెంట్ బ్యాంక్‌పై జనవరి 31న ఆర్‌బిఐ చర్యలు తీసుకోవడంతో ఆ సంస్థ ఆదాయం భారీగా తగ్గడంతో పాటుగా నష్టాలు పెరిగాయి. 2024 మార్చి ముగింపు నాటికి రూ. 8,650 కోట్ల నగదు బ్యాలెన్స్ ఉందని తెలిపింది. పేటియం ఆర్థిక పరిస్థితిని మెరుగు పర్చడానికి త్వరలో ఉద్యోగుల తొలగింపు ఉంటుందని సమాచారం. ఈ విషయమై ఆ సంస్థ సిఇఒ విజరు శేఖర్ శర్మ వాటాదారులకు రాసిన లేఖలో పేర్కొన్నట్లు రిపోర్టులు వస్తున్నాయి. ఈ నిర్ణయంతో సంస్థకు ఏటా రూ. 400-500 కోట్ల వరకు ఆదా అవుతుందని అంచనా వేశారని సమాచారం. నిబంధనలు ఉల్లంఘించిన పేటియం పేమెంట్ బ్యాంక్‌పై జనవరి 31న ఆర్‌బిఐ చర్యలు తీసుకోవడంతో ఆ సంస్థ ఆదాయం భారీగా తగ్గడంతో పాటుగా నష్టాలు పెరిగాయి. 2024 మార్చి ముగింపు నాటికి రూ. 8,650 కోట్ల నగదు బ్యాలెన్స్ ఉందని తెలిపింది.

గరుడ వార్త



# కోమటిరెడ్డికి ఆ విషయంలో అవగాహన లేదు: హరీష్ రావు



హైదరాబాద్: జనాభా అవసరాలకు అనుగుణంగా, అత్యాధునిక, నాణ్యమైన వైద్యాన్ని పేద ప్రజలకు అందించేందుకు బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ ఆలోచనతో హైదరాబాద్ నలువైపులా టిమ్స్ ఆసుపత్రులు ఏర్పాటు చేయాలని అప్పటి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో పాటు ఆ దిశగా వేగంగా అడుగులు వేశామని బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్ రావు తెలిపారు. శుక్రవారం ఆయన తన ట్విట్టర్ లో ట్వీట్ చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన టిమ్స్ ఆసుపత్రుల నిర్మాణాలపై మంత్రి కోమటి రెడ్డి వెంకట రెడ్డి విషం చిమ్మడం బాధాకరమైన విషయమన్నారు. 5 నెలలుగా ఆ నిర్మాణాలను, పనుల పర్యవేక్షణను గాలికి వదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం, లేని పోని ఆరోపణలు చేయడం మంచిది కాదన్నారు. ఆస్పత్రులు త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలనే ఆలోచన పక్కనపెట్టి రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. టిమ్స్ ఆసుపత్రుల పట్ల కనీస అవగాహన కూడా లేకుండా ఆర్ అండ్ బి శాఖ మంత్రి మాట్లాడటం దురదృష్టకరమైన విషయమన్నారు. టిమ్స్ ఎల్బీనగర్ ఆసుపత్రి నిర్మాణం జి౦14 అంతస్తులు మాత్రమే అయితే 27 అంతస్తులు అని మాట్లాడడం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అవగాహన రాహిత్యానికి నిదర్శనమని చురకలంటించారు. "ఎక్కువ అంతస్తులు ఉంటే రోగులు ఇబ్బంది పడతారని మొసలి కన్నీరు కార్చుతున్న మంత్రికి ఏం చెప్పాలో అర్థం కావడంలేదు. ఏప్రిల్ 5, 2022 న జైపూర్ లో నాటి రాజస్థాన్ కాంగ్రెస్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ నిర్మిస్తున్న 24 అంతస్తుల ఆసుపత్రి ఎందుకు కనిపించడం లేదు?, ఇండియా కూటమిలో భాగస్వామిగా ఉన్న సిఎం అరవింద్ కేజ్రీవాల్ ఢిల్లీలో నిర్మిస్తున్న 22 అంతస్తుల ఆసుపత్రి ఎందుకు కనిపించడం లేదు?, నిజంగా పేద ప్రజలకు మంచి చేయాలనే ఆలోచన ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉంటే, త్వరితగతిన టిమ్స్ ఆసుపత్రి నిర్మాణాలను పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలి" అని హరీష్ రావు డిమాండ్ చేశారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా వైద్య సదుపాయాలు పెంచాలి కానీ చవకబారు వ్యాఖ్యలు చేసి స్థాయిని మరింత తగ్గించుకోవద్దని సూచించారు.

# లోక్ సభ బరిలో 121 మంది నిశానిలు



న్యూఢిల్లీ: దేశ వ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్నాయి. ఇప్పటికే ఐదు విడతల పోలింగ్ ముగిసింది. ఇక ఆరో విడత శనివారం జరగనుండగా, ఏడవదైన చివరి దశ పోలింగ్ జూన్ 1న జరగనుంది. ఎన్నికల ఫలితాలు జూన్ 4న విడుదలకానున్నాయి. అయితే లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల గురించి ఏడీఆర్ కీలక రిపోర్ట్ బయటపెట్టింది. ఇందులో ఆసక్తికర విషయాలు ఉన్నాయి. లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేస్తున్న 8360 మంది అభ్యర్థులలో దాదాపు 121 మంది అభ్యర్థులు నిరక్షరాస్యులని అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ తన తాజా నివేదికలో వెల్లడించింది. ఈ నివేదిక ప్రకారం.. 359 మంది 5వ తరగతి వరకే చదువుకున్నట్లు తెలిపింది. 647 మంది అభ్యర్థులు 8వ తరగతి వరకు చదువుకున్నారు. 1,303 మంది అభ్యర్థులు తాము 12వ తరగతి ఉత్తీర్ణులయ్యామని, 1,502 మంది అభ్యర్థులు తాము గ్రాడ్యుయేట్ డిగ్రీని కలిగి ఉన్నారని ప్రకటించుకున్నారు. ఇక డాక్టరేట్ పొందిన అభ్యర్థులు 198 మంది ఉన్నారు. మొదటి దశ ఎన్నికలలో 639 మంది అభ్యర్థులు తమ విద్యార్హతలను 5, 12వ తరగతులని చెప్పగా.. 836 మంది అభ్యర్థులు గ్రాడ్యుయేట్ స్థాయి లేదా అంతకంటే ఎక్కువ అర్హతలు కలిగి ఉన్నారు. 26 మంది నిరక్షరాస్యులని చెప్పారు. నలుగురు తమ విద్యార్హతలను వెల్లడించలేదు. రెండో దశలో 533 మంది అభ్యర్థులు తమ విద్యా అర్హతలు 5, 12వ తరగతుల మధ్య ఉన్నాయని ప్రకటించగా, 574 మంది అభ్యర్థులు గ్రాడ్యుయేట్లు లేదా అంతకంటే ఎక్కువ చదివామని వెల్లడించారు. దాదాపు 37 మంది అక్షరాస్యులమని, ఎనిమిది మంది నిరక్షరాస్యులని చెప్పగా ముగ్గురు తమ విద్యార్హతలను అందించలేదు.

# ఆ ఎంపిని దారుణంగా చంపి... మృతదేహాన్ని ముక్కలుగా నరికి... చర్మాన్ని వలిచి



కోల్‌కతా: బంగ్లాదేశ్‌కు చెందిన ఎంపి మహమ్మద్ అన్వర్ ఉల్ అనర్‌ను అతి దారుణంగా హత్య చేసిన సంఘటన పశ్చిమ బెంగాల్‌లో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఎంపి మహమ్మద్ అన్వర్ ఉల్ చికిత్స నిమిత్తం పశ్చిమ బెంగాల్ లోని కోల్‌కతాకు వచ్చాడు. టౌన్‌హాల్‌లోని ఓ అపార్ట్‌మెంట్‌లోకి ఇద్దరు పురుషులు, ఒక మహిళతో కలిసి వెళ్లారు. మహిళతో హనీట్రాప్ చేయించి సదరు ఎంపిని హత్య చేసి ఉంటారని పోలీసులు అనుమానాలు వ్యక్తం చేశారు. అపార్ట్‌మెంట్‌లో అన్వర్ గొంతు నులిమి చంపారు అనంతరం మృతదేహాన్ని ముక్కలు ముక్కలుగా నరికి దుర్వాసన రాకుండా పసుపు పూయడంతో పాటు ఫ్రీజులో భద్రపరిచారు. శరీర భాగాల అనవాళ్లు తెలియకుండా ఉండటానికి చర్మాన్ని వలిచారు. అనంతరం శరీర భాగాలను ప్లాస్టిక్ బ్యాగ్‌లో పెట్టి పలు ప్రదేశాలలో పడేశాడు. బంగ్లాదేశ్ ఎంపి అదృశ్యం కావడంతో విచారణలో భాగంగా బంగ్లాదేశ్ నుంచి భారత్‌కు వచ్చిన వలసదారు జిహాద్ హవల్దార్‌ను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా తామే హత్య చేశామని ఒప్పుకున్నారు. బంగ్లాదేశ్ సంతతికి చెందిన అమెరికా పౌరుడు అఖ్తరు జమాన్ సదరు ఎంపికి మంచి స్నేహితుడిగా ఉన్నాడు. అఖ్తరు జమాన్ చెప్పడంతో తాము సదరు ఎంపిని చంపేశామని పోలీస్ విచారణలో హవల్దార్ ఒప్పుకున్నారు. మే 12న కోల్‌కతాలోని మరో స్నేహితుడి ఇంట్లో మహమ్మద్ అన్వర్ బస చేశారు. పని ఉందని బయటకు వెళ్లిన ఎంపి తిరిగి రాకపోవడంతో ఆయన స్నేహితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తులో భాగంగా హవల్దార్‌ను అదుపులోకి తీసుకొని ప్రశ్నించగా హత్య చేశానని ఒప్పుకున్నాడు. అమెరికాలో ఉండే అఖ్తరు జామన్ హత్య చేయమని చెప్పడంతో తాము మర్డర్ చేశామని హవాల్దార్ ఒప్పుకున్నాడు.

# విరిగిపడిన కొండచరియలు: 100 మంది మృతి



పపువా న్యూ గినియా: కొండచరియలు విరిగిపడడంతో వంద మంది మృతి చెందిన సంఘటన పపువా న్యూ గినియా దేశం ఎన్గా ప్రావిన్స్‌లో జరిగింది. కావోకలం గ్రామంలో కొండచరియలు విరిగిపడడంతో 100 మందికి పైగా గ్రామస్థులు దుర్మరణం చెందారు. సంఘటన పపువా న్యూ గినియా రాజధాని పోర్ట్ మోర్స్‌కు వాయువ్య దిశకు 600 కిలో మీటర్ల దూరంలో జరిగింది. భారీగా కొండ చరియలు విరిగిపడడంతో వందల ఇండ్లు కూలిపోయాయి. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని స్థానిక మీడియా వెల్లడించింది. రెస్క్యూ సిబ్బంది, ప్రభుత్వ అధికారులు అక్కడికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. ఆ గ్రామంలో బంగారు గనులు ఉన్నాయి. అధికారికంగా ప్రభుత్వం ఇంకా ప్రకటించలేదు.

## సహజీవనం ఎస్ఐ, కానిస్టేబుల్ సస్పెండ్



సిద్దిపేట: పరాయి స్త్రీతో సహజీవనం చేస్తున ఎస్ఐతో పాటు ఓ కానిస్టేబుల్ సస్పెండ్ చేసిన సంఘటన సిద్దిపేట, కరీంనగర్ జిల్లాల్లో జరిగింది. పోలీసులు తలెఇపిన వివరాల ప్రకారం సిద్దిపేట కమిషనరేట్ పరిధిలో కొమురవెల్లివలో ఎం నాగరాజు అనే వ్యక్తి ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్నారు. కరీంనగర్ జిల్లా ముస్తాబాద్ పోలీస్ స్టేషన్‌లో శ్రీనివాస్ అనే వ్యక్తి కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఎస్ఐ నాగరాజు, కానిస్టేబుల్ శ్రీనివాస్ తన భార్యలకు విడాకులు ఇవ్వకుండా ఇతర మహిళలతో అక్రమ సంబంధం పెట్టుకున్నట్టుగా ఆరోపణలు వచ్చాయి.
ఎస్ఐ నాగరాజు భార్య ఏకంగా తన పిల్లలతో కలిసి కొమురవెల్లి పోలీస్ స్టేషన్ ఎదుట ధర్నాకు దిగింది. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో సిద్దిపేట పోలీస్ కమిషనర్ విచారణ జరిపించారు.

## దూరదర్శన్‌లోకి ఏఐ యాంకర్లు వచ్చేశారు

హైదరాబాద్: రైతుల కోసం ప్రారంభించిన ప్రత్యేక ఛానెల్ "డిడి కిసాన్" మే 26తో తొమ్మిదేళ్లు పూర్తి చేసుకోనుంది. ఈ సందర్భంగా దూరదర్శన్ కీలక నిర్ణయం తీసుకుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో ఏఐ యాంకర్లను ప్రవేశపెట్టనున్నట్లు తెలిపింది. న్యూస్ రీడింగ్ కోసం ఏఐ క్రిష్, ఏఐ భూమి పేరిట ఇద్దరు యాంకర్లను తీసుకురానున్నట్లు వెల్లడించింది. దీంతో దేశంలో ఏఐ యాంకర్లు ఉన్న తొలి ప్రభుత్వ టీవీ ఛానల్ ఇదే అవుతుంది. ఈ యాంకర్లు ఏఐ కనెక్టెడ్ కంప్యూటర్లని ఇవి కూడా మనుషుల్లాగే పనిచేస్తాయని డీడీ కిసాన్ తెలిపారు. ఈ ఏఐ యాంకర్లు వ్యవసాయ రంగ పరిశోధనలు, మార్కెట్‌లో ధరలు, ప్రభుత్వ పథకాలు అలాగే వాతావరణ సమస్యలకు సంబంధించిన సమస్త సమాచారాన్ని అందజేస్తారని.. ఈ ఏఐ యాంకర్లు 50 భాషల్లో మాట్లాడగలరని డీడీ కిసాన్ వెల్లడించింది.

# ఉనికి కోసమే బీఆర్ఎస్ శవరాజకీయాలు.. మంత్రి జూపల్లి




హైదరాబాద్: ఉనికి కోసమే బీఆర్ఎస్ శవరాజకీయాలు చేస్తోందని మంత్రి జూపల్లి కృష్ణారావు మండిపడ్డారు. శుక్రవారం ఆయన గాంధీభవన్ లో మీడియాతో మాట్లాడుతూ.. తాను, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బీఆర్ఎస్‌పై ఎప్పుడైతే తిరుగుబాటు చేశామో.... అప్పుడు ఆ పార్టీపై కోలుకోలేని దెబ్బపడిందని... ఆ కోపంతో తనపై బీఆర్ఎస్ ఆరోపణలు చేస్తోందని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శ్రీధర్ రెడ్డి హత్యను రాజకీయంగా వాడుకోవడానికి తనపై అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. మృతుడికి అనేక వివాదాల్లో ప్రమేయం ఉందన్నారు. ఈ హత్యపై పూర్తి వివరాలు తెలియకుండా తప్పుడు ఆరోపణలు సరికాదన్నారు. శ్రీధర్ రెడ్డి కుటుంబంలో భూతగాదాలు ఉన్నాయని, ఆర్థిక లావాదేవీలు ఉన్నాయన్నారు. ఈ విషయం మండలంలో అందరికీ తెలుసునని చెప్పారు. కారణం ఏదైనా కావొచ్చు... ఈ అంశంపై నిష్పక్షపాతంగా విచారణ జరగాలని దోషులకు శిక్ష పడాలన్నారు. బీఆర్ఎస్ హత్యా రాజకీయాలు చేయడం సరికాదన్నారు. గతంలో తమ కార్యకర్తలు చనిపోయినప్పుడు తాము ఎప్పుడూ ఇలాంటి ఆరోపణలు చేయలేదన్నారు. హత్యలకు, రాజకీయాలకు ముడిపెట్టి మాట్లాడటం సరికాదన్నారు. శ్రీధర్ రెడ్డికి ఆయన కుటుంబంతోనే తగాదాలు ఉన్నాయని జూపల్లి పేర్కొన్నారు. కానీ కేటీఆర్, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అర్థంపర్థం లేని ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. ఈ హత్యలో ఎవరి ప్రమేయం ఉందో పోలీసులు తేలుస్తారన్నారు. కానీ తనపై అసత్య ప్రచారం సరికాదన్నారు. కేటీఆర్‌కు దమ్ముంటే గ్రామానికి వచ్చి ప్రజలను అడిగి నిజం తెలుసుకోవాలని సూచించారు. ఈ హత్య కేసులో సీబీఐ విచారణకు జ్యుడీషియల్ విచారణకు కూడా సిద్ధమన్నారు. హత్య విషయంలో తనపై నిందలు వేస్తోన్న కేటీఆర్, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

# నాలుగు రోజుల జ్యుడీషియల్ కస్టడీకి బిభవ్ కుమార్



న్యూఢిల్లీ: స్వాతి మాలివాల్ దాడి కేసులో నిందితుడిగా ఆరోపితుడైన కేజ్రీవాల్ అసిస్టెంట్ బిభవ్ కుమార్ ను ఢిల్లీ తీస్ హజారీ కోర్టు నాలుగు రోజలు జుడీషియల్ కస్టడీకి పంపించింది. ఆయనని మళ్ళీ మే 28న కోర్టు ముందు హాజరుపరుస్తారు. ఇదిలావుండగా బిభవ్ న్యాయవాదులు సిసిటివి ఫుటేజ్, డివిఆర్ లు సేకరించి భద్రపరచమని దరఖాస్తు చేసుకున్నారు. "ఈ సిసిటివి ఫుటేజ్ లు కేసును రుజువు చేస్తాయి. వారు అనేక సార్లు సోదాలు చేసి సిసిటివి ఫుటేజ్ లు తీసుకెళ్లారు. ఎన్ని ఫుటేజ్ లు ఉన్నాయన్నది మాకు తెలియదు. కానీ ఆ ఫుటేజ్ లను భద్రపరచాలని మేము కోరుతున్నాము" అని బిభవ్ తరఫు న్యాయవాది కోర్టులో వాదించారు. కానీ వారికి ప్రతికూలంగా అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదించారు. ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ నివాసానికి స్వాతి మాలివాల్ అక్రమంగా ప్రవేశించిందని, పైగా తనని వ్యక్తిగతంగా దూషించిందని బిభవ్ ప్రతి ఫిర్యాదును దాఖలు చేశారు. కాగా ఢిల్లీ పోలీసులు భిభవ్ కుమార్ ను గత వారం అరెస్టు చేశారు. స్వాతి మాలివాల్ తన ఆరోపణలో బిభవ్ కుమార్ తనను ఏడెనిమిది సార్లు చెంప పగుల కొట్టాడని, తాను ఏడ్చినా, లాగిపారేశారని, ఛాతీ, కడుపు, పొత్తి కడుపులో తన్నారని మే 13న ఫిర్యాదు చేసింది. పెండింగ్ క్రిమినల్ కేసులో విజిలెన్స్ డిపార్ట్ మెంట్ బిభవ్ కుమార్ ను గత నెల సర్వీసుల నుంచి తొలగించింది. బిభవ్ కుమార్ ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ కు పర్సనల్ అసిస్టెంట్(పిఏ).

## యూపీఎస్సీకి చంద్రబాబు లేఖ



అమరావతి: యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ)కి తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు లేఖ రాశారు. ఐఏఎస్ కన్ఫర్మేషన్ ప్రక్రియను వాయిదా వేయాలని కోరారు. ఇప్పుడు కన్ఫర్మేషన్ ప్రక్రియ చేపట్టడం ఎన్నికల నియమావళికి విరుద్ధమని స్పష్టం చేశారు. ఎన్నికల కోడ్ ఇంకా ముగియనందున ఇప్పుడు కన్ఫర్మేషన్ ప్రక్రియ సరికాదని చంద్రబాబు తన లేఖలో పేర్కొన్నారు. సీఎంవోలో ఉన్నవారికే పదోన్నతులు పరిమితం చేశారని ఆరోపించారు. కన్ఫర్మేషన్ జాబితా తయారీలో పారదర్శకత లేదని విమర్శించారు. ఐఏఎస్ కన్ఫర్మేషన్ జాబితాను పునఃపరిశీలించాలని చంద్రబాబు యూపీఎస్సీకి విజ్ఞప్తి చేశారు. కొత్త ప్రభుత్వం వచ్చే వరకు కన్ఫర్మేషన్ ప్రక్రియను వాయిదా వేయాలని కోరారు.

# భద్రాచలంలో నర్సింగ్ విద్యార్థిని మృతి..

## ఎమ్మెల్యేను నిలదీసిన విద్యార్థి సంఘాలు



**భద్రాచలం:** భద్రాచలంలో నర్సింగ్ విద్యార్థిని పగిడిపల్లి కారుణ్య అనుమానాస్పద మృతి ఉద్రిక్తతకు దారి తీసింది. విద్యార్థిని మరణానికి నిరసనగా కాలేజీ ఎదుట ఆమె కుటుంబసభ్యులు, బంధువులు ఆందోళనకు దిగారు. తమకు న్యాయం చేయాలని.. నర్సింగ్ కాలేజీని సీజ్ చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నాకు దిగారు. ఈ క్రమంలో కాలేజీకి వద్దకు వచ్చిన స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు.. యాజమాన్యంతో మాట్లాడారు. ఈ క్రమంలో ఎమ్మెల్యేతో బాధిత విద్యార్థిని బంధువులు, విద్యార్థి సంఘాలు వాగ్వాదానికి దిగాయి. నిందితుల తరఫున వచ్చారా? అని నిలదీశారు. ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ క్రమంలో కారుణ్య బంధువులకు సర్దిచెప్పేందుకు ఎంత ప్రయత్నించినప్పటికీ వినిపించుకోలేదు. దీంతో విసుగుచెందిన ఎమ్మెల్యే అక్కడి నుంచి వెళ్లిపోయారు.

**అసలేం జరిగిందంటే..**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పట్టణం కూనవరం రోడ్డులో ఉన్న ఓ ప్రైవేట్ నర్సింగ్ కళాశాలలో పగిడిపల్లి కారుణ్య (17) బీఎస్సీ మొదటి సంవత్సరం చదువుతున్నది. గురువారం తెల్లవారుజామున 3:40 గంటలకు ఓ విద్యార్థిని బాత్‌రూం వెళ్లేందుకు బయటకు రాగా కారుణ్య కళాశాల ఆవరణలో రక్తపు గాయాలతో పడి ఉన్న విషయాన్ని గమనించి తోటి విద్యార్థినులతో కలిసి హాస్టల్ వార్డెన్‌కు తెలిపింది. వెంటనే 108 వాహనంలో భద్రాచలం ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు తరలించగా, చికిత్స పొందుతూ రాత్రి 8.30 గంటలకు మృతి చెందినట్టు ఎస్సై విజయలక్ష్మి తెలిపారు. దవాఖాన వద్ద కారుణ్య తల్లిదండ్రులు, బంధువులు ఆందోళనకు దిగగా గిరిజన, దళితసంఘాల నాయకులు మద్దతు పలికారు. భద్రాచలం ఏఎస్పీ దవాఖాన వద్దకు వచ్చి సర్దిచెప్పడంతో ఆందోళన విరమించారు. కాగా కారుణ్య శరీరంపై గాయాలు ఉండటంతో విద్యార్థిని మృతిపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. హాస్టల్‌లో గుర్తుతెలియని వ్యక్తులు ఆమెపై దాడి చేశారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలోనే శుక్రవారం ఉదయం కాలేజీ వద్దకు చేరుకున్న మృతురాలి బంధువులు, విద్యార్థులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు.

# సోనియా గాంధీని ఏ హెూదాలో రాష్ట్రానికి పిలుస్తారు ? : జగదీష్ రెడ్డి




సూర్యాపేట : జూన్ 2న సోనియా గాంధీని ఏ హెూదాలో రాష్ట్రానికి పిలుస్తారు? తెలంగాణ రాష్ట్రం మళ్లీ పరాయి పాలనలోకి వెళ్లిందని సూర్యాపేట శాసనసభ్యుడు జగదీష్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తెలంగాణ రాష్ట్రంలో సగం పాలన ఢిల్లీ నుంచి చేయాల్సి వచ్చిందన్నారు. రాష్ట్రంలో ఏ పని చేయాలన్న ఢిల్లీలో అనుమతి తీసుకుని చేయాలి. రాష్ట్ర హక్కులు, నదీ జలాలను హరిస్తున్నారని విమర్శించారు. పదేళ్లుగా ఎంతో బాగా పాలన చేశాం. 2014 జూన్ రెండు నుంచి 2023 డిసెంబర్ వరకు తెలంగాణ రాష్ట్రాన్ని తెలంగాణ వాళ్లు పరిపాలించుకున్నారు. మళ్లీ దురదృష్టవశాత్తు పరాయి పాలన వచ్చి ఢిల్లీపై ఆధార పడాల్సిన దురదృష్టం వచ్చిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు తుంగలో తొక్కి ప్రజలను మోసం చేసిందని మండిపడ్డారు. కరెంట్ సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. సెల్‌ఫోన్ లైట్లతో హాస్పిటల్స్‌లో ఆపరేషన్లు చేస్తున్న విషయాలు పత్రికల్లో వచ్చాయంటే అంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు.

Printed, Published and owned by **VISHWANATH V**, Printed at S A Printers D No 3 92 Shed No 2, Sy No 45 and 49, Sadashiv Nagar Narapally Village, Ghatkesar Mandal, Medchal - Malkajgiri District, Telangana - 501301.
and Published from D.No. 5-87, Near Gandhi Statue, Aliyabad, Shamirpet (M) - 500 078, Medchal-Malkajgiri District, Telangana State.
Editor : **VISHWANATH V**, **RNI Regd. No. TELTEL/2023/86207**, Phone No. 8977598262, Email Id : reportervishwanath@gmail.com